www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 184 సోమవారం, మార్చి 30, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వ హయాంలో దళితుల అణచివేత ఎక్కువ అయిందని కాంగ్రెస్ నేత, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి సంకుచితవాదంతో విద్వేషకర వాతావరణం నెలకొంది. దళితులు, ఆదివాసీ వర్గాలపై దాడులు , వారిపట్ల వివక్ష పెరుగుతోందని అన్నారు. మిగతా2లో...

## భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!



**న్యూఢిల్లీ,మార్చి 29:**దేశంలో ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ సరఫరా పెంపుపై దృష్టి సారించింది.భారతదేశంలో ఎల్పీజీ నిల్వలను పెంచే లక్ష్యంతో పెట్రోలియం ఉత్పత్తులను తరలిస్తున్న మరో రెండు ఇంధన నౌకలు హోర్ముజ్ జలసంధి నుంచి బయలుదేరినట్లు సమాచారం. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, మిగతా2లో...

## ఇక భూతల పోరు?

**దళాలను మోహరిస్తున్న అమెరికా**


**చర్చలంటూనే ఇదేం పని ? : నిలదీసిన టెహ్రాన్**

**ఇరాన్ దాడిలో కీలక నిఘా విమానాన్ని కోల్పోయిన అగ్రరాజ్యం**




**వాషింగ్టన్,మార్చి 29:**ఇరాన్‌పై భీకర భూతల దాడులకు అమెరికా రం గం సిద్ధం చేసుకొంటోంది. ఇందులో భాగంగా ఆదివారం అమెరికాకు చెందిన అత్యంత శక్తివంతమైన యుద్ధనౌక యుఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియాకు చేరింది. అయితే ఇది ఏ ప్రాంతంలో ఉందనేది వెల్లడికాలేదు. ఈ యుద్ధ నౌకలో 2,500 మంది వరకూ మెరైన్ సైనికులు ఉన్నారు. ఇ ప్పటికే ఇక్కడున్న సైన్యంతో కలిపితే ఇప్పుడు ఇక్కడ అమెరికా నావికాదళం బలం 3,500కు చేరుకుంది. ఇక్కడికి అమెరికా మెరైన్స్ చేరుకున్న విషయాన్ని యుఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ సోషల్ మీడియా ద్వారా ప్ర కటించింది. ఇక్కడికి చేరిన ట్రిపోలీ అధునాతన ఉభయచర దాడుల సామర్థ్యపు

మిగతా2లో...



## పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

**అనువైన ప్రదేశాలను గుర్తించాలి : పుష్కర ఘాట్లు అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, మార్చి 29:** గోదావరి పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి.. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రధాన ఆలయాలు , పుష్కర ఘాట్ల అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి

మిగతా2లో...

# భవిష్యత్ టిడిపిదే...

- కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన
- ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి
- పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు





**అమరావతి, మార్చి 29:** గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిం దన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019–24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని మిగతా2లో...

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

**- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**




**హైదరాబాద్,మార్చి 29:** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన మిగతా2లో...

# ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు

- పోషణ, పర్యవేక్షణ బిల్లు వారికి రక్షణ కవచం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ



**హైదరాబాద్, మార్చి 29:** రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ”తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు–2026” కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. ”మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం.తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ మిగతా2లో...



## సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

**హైదరాబాద్, మార్చి 29:** మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నా బావమరిది, నా తమ్ముడిపై రేవంత్ ఆరోపణలు చేశారు. మీ తమ్ముడు చేసిన అవినీతి, నీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే, నేను సిద్ధమే అని హరీష్ రావు స్పష్టం చేశారు.హౌస్ కమిటీ వద్దు, సీబీసీఐడీ వద్దు, సిట్టింగ్ జడ్జితో విచారణకు రావడానికి దమ్ముందా అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి అంశం నుంచి డైవర్షన్ కోసం మా మీద బురద జల్లుతున్నారు. మిగతా2లో...

## యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి



**న్యూఢిల్లీ, మార్చి 29:** పశ్చిమాసియాలో గత నెల రోజులుగా కొనసాగుతోన్న యుద్ధం ... ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. 132వ ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. మోడి మాట్లాడుతూ ... ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కీలక ఘటనలు జరిగాయని అన్నారు. గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచమంతా అనేక సమస్యలు ఎదుర్కొందని, దాని నుంచి బయటపడిన తర్వాత.. మిగతా2లో...

## పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం




**హైదరాబాద్, మార్చి 29:** పలు పద్దులకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఆదివారం శాసనసభలో విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, కార్మిక, ఉపాధి, అటవీ, పర్యావరణం, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల పద్దులపై శాసనసభ చర్చించింది. పద్దులపై జరిగిన చర్చకు విద్య, వైద్యానికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు, భవనాలశాఖకు సంబంధించి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మికశాఖ మంత్రి వివేక్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమాధానమిచ్చారు. అనంతరం స్పీకర్ సభను సోమవారం ఉదయం మిగతా2లో...

# భవిష్యత్ టిడిపిదే...

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తామని పునరుద్ఘాటించారు. కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నామని విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు తమకు అవసరం లేదన్నారు. కష్టపడే కార్యకర్తలు, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే అని తెలిపారు. ప్రజలతో మమేకం కావాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని, న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ, డిఎస్‌సి భర్తీ వంటి వాటిని అమలు చేశామన్నారు. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్‌లోనూ పెంచబోమన్నారు. అమరావతిలో మొదటి ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తిచేసి ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని, ఇక మూడు ముక్కలాట లేదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అదే అమరావతి అని వివరించారు. భవిష్యత్‌లో పోలవరాన్ని కూడా పూర్తిచేస్తామన్నారు. టిడిపి అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని, వైసిపి చేసే తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌డిఎ గెలవాలని చెప్పారు. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టిడిపి అధ్యక్షులు మాణిక్య యాదవ్, తెలంగాణ నాయకుడు నర్సింహులు మాట్లాడారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సారి వేదికపై యువ నేతలకు పెద్దపీట వేశారు. వేదికపై కార్యకర్తలను, సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో 60 నియోజకవర్గాలకు చెందిన సీనియర్ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు.

# పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి 15 లేదా 20 రోజుల్లోగా నివేదికను అధికారుల కమిటీకి అందజేయాలన్నారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి పంపాలని తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తరువాత ప్రణాళికలకు సంబంధించిన నివేదికపై క్యాబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని నిర్దేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై వారికి సీఎం పలు సూచనలు చేశారు.

# ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు

(మొదటి పేజీ తరువాయి)

బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం" అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజరు పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ "ఇన్ కంప్లీట్ లైఫ్"లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది" అని సీఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

**పరిహారం పెంచడం సాధ్యం కాదు**

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

# పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

10 గంటలకు వాయిదా వేశారు. అంతకు ముందు జరిగిన చర్చలో ఎంఐఎం శాసనసభ్యులు మహ్మద్ పాషాఖాద్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, బీజేపీ సభ్యులు కాటెపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ సభ్యురాలు డాక్టర్ రాగమయి, కాంగ్రెస్ సభ్యులు బి.మనోహర్ రెడ్డి, బీజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్, సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రులు మంజూరు నిస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదని విమర్శించారు. మంత్రుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. విద్యకు బడ్జెట్ పెంచాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నత విద్య బలోపేతం కాదని తెలిపారు. రోడ్డెక్కుతున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఈవోలుగా ఇతర శాఖల వారిని నియమించొద్దని సూచించారు. అసంఘటితరంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీల దోపిడీ నుంచి కాపాడాలన్నారు. సింగరేణిలో కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలనీ, ఆర్టీసీలో యూనియన్లను పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లపై రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుంది. ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు సూచన బాగుందనీ, అసంఘటితరంగ కార్మికులకు లబ్ధి జరిగేలా ఆలోచిస్తామని మాటిచ్చారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన బిల్లును శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను కాపాడుకుంటూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వివరించారు. వైద్యారోగ్యశాఖలో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపడుతున్నట్టు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 10 ఏండ్లలో నిర్లక్ష్యం చేసిన అటవీ, దేవాదాయశాఖలను గాడిలో పెడుతున్నామని చెప్పారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు

**న్యూఢిల్లీ,మార్చి 29:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరో అరుదైన ఘనత సాధించారు. దేశంలో పవర్‌ఫుల్ ఇండియన్స్ (శక్తిమంతమైన భారతీయులు) జాబితాలో ఆయన చోటు సంపాదించారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన వంద మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 90వ స్థానాన్ని పొందారు. మోదీ ప్రస్తుత కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు అయిన కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు. గతేడాది 2025 అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా (AI 171) విమాన ప్రమాదం.. అలాగే ఇండిగో విమానయాన సంక్షోభాలను పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదే విధంగా దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విమాన ప్రయాణాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. లోక్‌సభ సభ్యుడిగానే కాకుండా కేంద్ర మంత్రిగా పార్లమెంటులో బలమైన ప్రాంతీయ గళాన్ని ఆయన తనదైన శైలిలో వినిపిస్తున్నారు. అలాగే పలు సామాజిక అంశాలపై నిరంతరంగా ఆయన పోరాటం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు రామ్మోహన్ నాయుడు మంచి ఫొటోగ్రాఫర్ కూడా. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 38 ఏళ్ల అత్యంత పిన్న వయస్కుడైన కేంద్ర మంత్రుల్లో ఒకరిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు.



# గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌కు చెందిన దళితులు, ఆదివాసీలతో తాను ఇటీవల మాట్లాడినప్పుడు, వారి సాధకబాధకాలు తెలిసివచ్చాయని ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వారి సాధకబాధకాలను తెలియచేయాల్సిన కనీస బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. 2016 ఉన్నా దారుణ ఉదంతం బాధితుల పట్ల తాము పూర్తిగా సంఘీభావం వ్యక్తం చేస్తున్నామని, వారికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనను కలిసిన బాధితులలో ఉన్న దళితులు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ దళితులతో తాను మాట్లాడినప్పుడు వారి కష్టాలు నష్టాల గురించి ఎంతో అవగావహన కల్గింది. ఆందోళన కల్గించాయని రాహుల్ తెలిపారు. వారికి న్యాయం కోసం మరింతగా స్పందించాల్సిన అవసరం ఉందనే అంశాన్ని గుర్తించానని పేర్కొన్నారు.

# ఇక భూతల పోరు?

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధనౌకగా పేరొందింది. అంతకు ముందు చైనాకు సవాలు విసురుతూ కొంతకాలం జపాన్ తీరంలో మోహరించుకుని ఉంది. అతి కొద్దిరోజుల్లోనే పశ్చిమాసియాకు అత్యంత సుశిక్షితులైన పదివేల మంది వివిధ స్థాయిల సైనికులను పంపిస్తుందని ట్రంప్ ఇటీవల తెలిపారు. చర్చల్లో పురోగతి ఉందని చెపుతూనే ఇరాన్‌పై ఇకపై దాడి తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరిస్తూ వస్తున్నారు. గత 20 సంవత్సరాలలో ఎప్పుడూ లేని విధంగా అమెరికా సేనలు ఇప్పుడు అత్యధిక సంఖ్యలో పశ్చిమాసియాకు చేరాయి. ఇంతవరకూ వైమానిక,క్షిపణుల దాడులలో ఇరాన్ సైన్యం ఎప్పటికప్పుడు శక్తివంతంగా ఉండటం, మరో వైపు అమెరికా సైనిక స్థావరాల ఉన్నాయనే కారణంతో అత్యంత కీలకమైన గల్ఫ్ దేశాలను దెబ్బతీస్తూ ఉండటంతో వెంటనే తీవ్ర కార్యాచరణలో భాగంగా ట్రంప్ ఆదేశాలతోనే భూతలపోరుకు అమెరికా సేనలు సిద్ధం అయినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఇప్పుడున్న బలగాలతోనే ఇరాన్ లోని అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లోకి ఇరాన్ సైనికులు చేరుకుని దాడులకు ,స్వాధీనప్రక్రియకు దిగుతారని వెల్లడైంది. అయితే తక్షణ రీతిలో భూతల దాడులకు అమెరికా దిగుతుందా? లేక మరింత అదును కోసం వేచి చూస్తుందా? అనే విషయంపై స్పష్టత రాలేదు. అమెరికా సేనలొస్తే తగులబెట్టేస్తాం శవపేటికలే భూతల దాడుల హెచ్చరికలపై ఇరాన్ స్పీకర్ స్పందన అమెరికా భూతల దాడులకు సిద్ధం అవుతుందనే వార్తలపై ఇరాన్ స్పీకర్ మెహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరిక సేనలు ఇరాన్ నేలపైకి వచ్చే ఘడియల కోసం చూస్తున్నాం. వారు చేరుకోగానే మా మంటల్లో వారు మాడిపోవల్సిందే. వారినే కాకుండా వారి ప్రాంతీయ స్థాయి వాటాదార్లను కూడా తగు విధంగా శిక్షిస్తామని ఆయన ఘాటైన పదజాలంతో మండిపడ్డారు. అమెరికాకు ధైర్యముంటే ఇరాన్‌పై పదాతిదళ దాడులకు దిగమనండి చూద్దాం అని సవాలు విసిరారు. వారు ఇక్కడికి వస్తే తమ ప్రతీకారం ఎంతతీవ్రంగా ఉంటుందనేది వారికే కాకుండా వారి మిత్ర దేశాల వారికి కూడా తెలిసివస్తుందన్నారు. ఇక అమెరికా నుంచి వెలువడుతున్న చర్చల ప్రతిపాదన గురించి మాట్లాడుతూ వారి షరతులకు తలొగ్గేది లేదన్నారు. అమెరికా నుంచి 15 అంశాల ఫార్ములా అందింది.

# భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలకు భారత నౌకాదళ యుద్ధనౌకలు భద్రత కల్పిస్తున్నాయి. దేశంలో ఇంధన అవసరాలను సమృద్ధిగా తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మూడు ఎల్పీజీ నౌకలు భారత్‌కు చేరుకోగా, త్వరలో మరికొన్ని నౌకలు కూడా రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో దేశంలో ఇంధన సరఫరా అంతరాయం లేకుండా కొనసాగుతుందని భావిస్తున్నారు.

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి చైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి : మార్చి 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను , బదిలీ చేసింది. ఏపీఈడీబీ సీఈవోగా సగిలి షణ్మోహన్‌ను నియమించింది. ఏపీఐఐసీ ఎండీగా ఎఎస్ దినేష్‌కుమార్ , గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మను ,విశాఖ జిల్లా కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్‌ను నియమించింది. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎంఎన్ హరేందిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతిని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను కూటమి ప్రభుత్వం నియమించింది .

# సీఎం రేవంత్ రెడ్డి సిద్దమా...?

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఎటువంటి తప్పు చేయకుంటే, విచారణకు రావాలని సవాల్ విసిరారు. మీ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల టెండర్లు పొంగులేటికే ఇచ్చావు. అలాగే, నీ కలల ప్రాజెక్ట్ మూసీ పునరుద్ధరణ మంత్రి పొంగులేటికి ఇచ్చారు. అందుకే పొంగులేటిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నావని విమర్శించారు. 20 స్కామ్‌లపై విచారణకు మేము లేఖ రాశాం. సీఎం రేవంత్‌కు దమ్ముంటే వాటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి

(మొదటి పేజీ తరువాయి)

దేశాల మధ్య కొనసాగుతోన్న యుద్ధాలు పరిస్థితులను మార్చేశాయని తెలిపారు. ప్రస్తుతం అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం గురించి మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులకు సాయం అందిస్తున్న ఆయా ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంధన సరఫరాకు కీలకమైన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తిందని వివరించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని మోడి పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సంక్షోభాన్ని రాజకీయం చేస్తున్నవారిని మోడి హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని.. ఇది 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన విషయమని అన్నారు. ఇక్కడ స్వార్థపూరిత రాజకీయాలకు తావు లేదని చెప్పారు. తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ప్రధాని మోడి విజ్ఞప్తి చేశారు.

## కలాం ఫౌండేషన్ గ్రామీణ గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 29( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోయే గ్రామీణ గ్రంథాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం పోటీ పరీక్షలకు గాను పుస్తకాలు అందజేయడం జరిగింది. అలాగే హైదరాబాద్ పట్టణానికి చెందిన ఈటీవీ సీనియర్ రిపోర్టర్ రజాక్ సైతం పుస్తకాలు అందజేసి సహకరించారు.

## భూపాలపల్లి విద్యార్థినిగా మారిన మహిళా ఎస్సై అమూల్యా



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 29 (పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. టేకుమట్ల మహిళా ఎస్సై అమూల్య, విద్యార్థిని వేషధారణలో (స్టూడెంట్ గెటప్) పరీక్షా కేంద్రం వద్ద ప్రత్యక్షమయ్యారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థినులను వేధిస్తున్న ఆకతాయిల ఆట కట్టించేందుకు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఖాకీ యూనిఫాం వదిలి, ఎరుపు రంగు డ్రెస్సులో చేతిలో పుస్తకాలు పట్టుకుని సాధారణ విద్యార్థినిలా వెళ్లారు. పోలీసులు ఏ రూపంలోనైనా మన పక్కనే ఉంటారని నిరూపించిన ఎస్సై అమూల్య ధైర్యాన్ని, సమయస్ఫూర్తిని స్థానికులు అభినందిస్తున్నారు. ఇది ఆకతాయిలకు ఒక గట్టి హెచ్చరిక అని వారు పేర్కొంటున్నారు.

## దివంగత ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్రకు ఘన నివాళి





**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మార్చి 29 (పీపుల్స్ న్యూస్)** దివంగత ఐపిఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి వేడుకలు హైదరాబాదులోని ఎస్సార్ నగర్ లో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన అసమాన ధైర్యసాహసాలను, నిబద్ధతను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఉమేష్ చంద్ర చేసిన సేవలపై రచించిన పుస్తకాన్ని డిజిపి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజిపి సి.హెచ్. ద్వారకా తిరుమలరావు, ఉమేష్ చంద్ర తండ్రి చదలవాడ వేణుగోపాలరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమేష్ చంద్ర పై రాసిన పుస్తకానికి ముందు మాటను డిజిపి బి శివధర్ రెడ్డి రాశారు.ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్ర తన వృత్తి జీవితమంతా చిత్తశుద్ధితో పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించారని డిజిపి పుస్తకం ముందు మాట లో పేర్కొన్నారు. ముఖ్యంగా తీవ్రవాద కార్యకలాపాలు అధికంగా ఉన్న క్లిష్ట సమయంలో ఆయన చూపిన దృఢ సంకల్పం ప్రజల భద్రత పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. తోటి అధికారులకు ఒక మార్గదర్శిగా, బృంద స్ఫూర్తిని నింపే నాయకుడిగా గుర్తింపు పొందిన ఉమేష్ చంద్ర వృత్తిపరమైన వారసత్వం నేటి యువ అధికారులకు స్ఫూర్తిదాయకమని, ఆయన అంకితభావాన్ని స్మరించుకుంటూ ఈ పుస్తకాన్ని వెలువరించడం ఆయనకు దక్కే నిజమైన నివాళి అని డిజిపి శివధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ -- 2025 లో జీడిమెట్ల ఎస్ ఐ ఎంపిక.



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 29 (పీపుల్స్ న్యూస్) :** మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ నగరంలో జరుగుతున్న ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ -- 2025 లో జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ నుండి ఎంపికైన జట్టులో, జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆర్. ప్రేమ్ సాగర్ ఎస్.ఐ. ఆఫ్ పోలీస్‌లి ఎంపిక కావడం గర్వకారణం. ప్రస్తుతం ఈ పోటీల్లో పాల్గొంటున్న ఆయనకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు.గతంలో రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలలో ఆర్. ప్రేమ్ సాగర్ విశిష్ట ప్రతిభ కనబరిచి 2 బంగారు పతకాలు, 1 వెండి పతకం, 1 కాంస్య పతకం సాధించడం విశేషం. ఇది ఆయన కృషి, క్రమశిక్షణ, విధి పట్ల నిబద్ధతకు నిదర్శనం.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో కూడా రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నారు.

# మాజీ మంత్రి కడియం శ్రీహరిపై దూషణలు... కౌశిక్ రెడ్డిపై ఆగ్రహ జ్వాలలు

### -- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మదన్ మోహన్



**బాలానగర్ మార్చి 30 ( పీపుల్స్ న్యూస్)**దళిత నేతపై దూషణల కలకలం... అసెంబ్లీలో ఉద్రిక్తత తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆదివారం చోటుచేసుకున్న ఘటన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన దళిత సీనియర్ నాయకుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. అసెంబ్లీ వంటి ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే వేదికపై ఇలాంటి అసభ్య ప్రవర్తన చోటుచేసుకోవడం తీవ్రంగా ఖండనీయమని పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దళిత సమాజానికి చెందిన సీనియర్ నేతను అవమానించేలా మాట్లాడటం, బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. పునరావృత వివాదాలు పాడి కౌశిక్ రెడ్డి గతంలో కూడా పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పై అసభ్య పదజాలం వాడిన ఘటన జాతీయ మహిళా కమిషన్ ముందు క్షమాపణ చెప్పిన సందర్భం షెడ్యూల్డ్ తెగలకు చెందిన మంత్రి సీతక్కపై చేసిన విమర్శలు ఈ పరిణామాలు కలిసి ఆయన ప్రవర్తనపై మరింత విమర్శలు తెచ్చిపెడుతున్నాయి. సీనియర్ నేతల మౌనం పై అనుమానాలు అసెంబ్లీలో జరిగిన ఈ ఘటనపై సీనియర్ శాసన సభ్యులు హరీష్ రావు, కేటీఆర్ స్పందించక పోవడం కూడా చర్చనీయాంశమైంది. వారి మౌనం వెనుక కారణాలపై రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలు వ్యక్తం అమవుతున్నాయి. కఠిన చర్యల డిమాండ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మదన్ మోహన్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తూ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కడియం శ్రీహరికి మరియు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీ గౌరవాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలపై ప్రశ్నలు ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజమే అయినా, అవి మర్యాదపూర్వకంగా వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనతో అసెంబ్లీ మర్యాద, రాజకీయ నాయకుల బాధ్యతపై మళ్లీ చర్చ మొదలైంది.శ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రాజకీయ నాయకులు సంయమనం పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

# భక్తి ఉప్పొంగిన 'మట్టల ఆదివారం' -- జయఘోషలతో మార్మోగిన బాలానగర్!

### -- పాస్టర్ రెవ. జి.కె. ప్రసాద్




**బాలానగర్ మార్చి 30 ( పీపుల్స్ న్యూస్):**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. క్రైస్తవ సోదరులు 'మట్టల ఆదివారం' (పామ్ సండే) వేడుకలను అపూర్వ భక్తిశ్రద్ధలతో, జయోత్సాహ నినాదాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఎలిమ్ ఎంబి చర్చి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమం ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. చిన్నారుల నుండి పెద్దల వరకు పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. చేతుల్లో ఈత మట్టలు, ప్లకార్డులు పట్టుకుని పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. "హోసన్నా జయం... రాజుల రాజుకే జయం... క్రీస్తు రాజుకే జయం..." అంటూ మార్మోగిన నినాదాలు బాలానగర్ వీధులను ఆధ్యాత్మిక ఆనందంతో నింపాయి. మట్టల ఆదివారం విశిష్టత ఈ సందర్భంగా పాస్టర్ రెవ. జి.కె. ప్రసాద్ మాట్లాడుతూ, మట్టల ఆదివారం ప్రాముఖ్యతను వివరించారు. యేసుక్రీస్తు గాడిద పిల్లపై జెరూసలేం నగరంలోకి ప్రవేశించినప్పుడు ప్రజలు మట్టలతో స్వాగతం పలికిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. మహా పరిశుద్ధ వారానికి శ్రీకారం ప్రస్తుతం కొనసాగుతున్న ఉపవాస దీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, ఈ 'మహా పరిశుద్ధ వారం' (హోలీడే ) సందర్భంగా చర్చిల్లో ప్రతిరోజూ ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఆదివారం జరగనున్న ఈస్టర్ పండుగ వరకు ఈ విశేష ప్రార్థనలు కొనసాగనున్నాయి. మొత్తంగా, భక్తి, ఆనందం, ఐక్యత కలిసిన ఈ మట్టల ఆదివారం వేడుకలు బాలానగర్ ప్రాంతానికి ఆధ్యాత్మిక కాంతిని చేకూర్చాయి.

# వేసవి కాలములో త్రాగు నీటి సమస్య లేకుండా చేస్తా

**త్రాగు నీటి ఎద్దటి లేకుండా చేతి పంపులు రిపేరు చేయించడం జరుగుతుంది**
**మిషన్ భగీరథ నీటిని వృధా చెయ్యద్దు**
**లక్ష్మీదేవిపేట గ్రామములో వాడ వాడ తిరుగుతూ ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్న సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్**





**(లక్ష్మీదేవిపేట) ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 29 (పీపుల్స్ న్యూస్)** లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని 99 రోజుల ప్రణాళిక లో భాగంగా 12 వార్డులలోని నీటి సమస్యలను పర్యవేక్షిస్తూ నివారణ మార్గాన్ని అధికారులకు సూచిస్తున్న సర్పంచ్ బొమ్మకంటి వంశావతి-రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా ఉండాలని, ఇంటింటికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శికి పలు సూచనలు చేసిన సర్పంచ్ వంశావతి రమేష్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకొల్ల వెంకటేష్,గ్రామ కార్యదర్శి నాగరాజు,వార్డు సభ్యులు కడివేండి తిరుపతి,మడిపోజు మహేష్ అజ్మీరా రమేష్,గజవేణి రమేష్ గాజర్ల చరణ్ సోషల్ మీడియా బండ నితిన్ బీరెల్లి రవి తేజ తో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి**
**సుప్రీంకోర్టు తీర్పుపై పార్లమెంట్ లో చర్చ జరపాలి**
**బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**



**ఖమ్మం /నేలకొండపల్లి /మార్చి 29/(పీపుల్స్ న్యూస్):** భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కును దళిత క్రైస్తవుల కు వర్తింపజేయడంలో జరుగుతున్న చారిత్రక అన్యాయంపై, సుప్రీంకోర్టు తీర్పుపై పార్లమెంట్లో చర్చ జరగాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. నేలకొండపల్లి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేవలం మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, ఆర్థిక వెసులుబాటు తనం తొలగిపోవన్నారు ,దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ హోదాను పరిమితం చేశారని, ఆ తర్వాత 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు వర్తింపజేశారన్నారు.ప్రభుత్వం క్రైస్తవ దళితులను విస్మరించడం ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (వివక్ష రహితం)లను ఉల్లంఘించడమేనన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు ఉందని, అతనికి రాజ్యాంగపరంగా అందాల్సిన సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. జీఓ ఎంఎస్ నం:341 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దళిత క్రైస్తవులను 'బిసి-సి' వర్గంగా గుర్తించారని, అయితే వీరికి అందుతున్న 1 శాతం రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఏమాత్రం సరిపోదని, వీరికి పూర్తిస్థాయి ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని బాబురావు గుర్తు చేశారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవుల పరిస్థితి ఇతర ఎస్సీల కంటే హీనంగా ఉందని, మతంతో సంబంధం లేకుండా వారికి ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫార్సు చేశారన్నారు. "ఎవరైనా వేరే మతంలోకి మారినప్పటికీ పుట్టకతో వచ్చే కులం మారబోదని పెళ్లయ్యాక కూడా అది అలాగే ఉంటుందని 13, ఫిబ్రవరి 2026 న అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చిందనే విషయాన్ని గుర్తు చేశారు." కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు.

## అపరమేధావి డా. దివ్యమూర్తికి కరీంనగర్ ఫిలిం భవన్లో భారత స్ఫూర్తి కిరీటి గౌరవ పురస్కారం



**ఖమ్మం /మార్చి 29/(పీపుల్స్ న్యూస్ )**అపరమేధావి డా. దివ్యమూర్తికి ఆదివారం నాడు కరీంనగర్లో గల ఫిలిం భవన్ లో భారత స్ఫూర్తి కిరీటి గౌరవ పురస్కారం లభించింది. తెలుగు వెలుగు సాహితి వేదిక వారు ఈ పురస్కారాన్ని దివ్యమూర్తికి అందజేశారు.ఈ పురస్కారాన్ని దివ్యమూర్తి ప్రముఖ వ్యక్తి వంగాల శాంతి కృష్ణ ఆచార్య మరియు ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నంద చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. దివ్యమూర్తి ప్రతిభ మరియు సేవ చూసి సామాజిక రంగంలో ఈ యొక్క అవార్డు ఇస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం డా.దివ్యమూర్తిని ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని మరియు సన్మానం జరగడం కూడా సంతోషంగా ఉందని దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 70 అవార్డులు వచ్చాయని, 128 వేదికల మీద సన్మానం జరిగిందని డా.దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలోని రాజ్ కుమార్, బూట్ల రాజ మల్లయ్య, వైరాగ్యం ప్రభాకర్, సంఘ శ్రీధర్, సహజ నటిని గుంటుక రాధిక, కానుగుల మోహన్ రావు, నాగుల సత్యం గౌడ్, వేముల తిరుపతిరెడ్డి, దుడ్డెల ప్రశాంత్, అద్దంకి నాగరాజు, తొవిటి సదానంద చారి, కాసులు కిరణ్ కుమార్, పూర్ణచంద్రచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ & డ్రైవ్‌లో 138 మందిపై కేసులు.

DRUNK AND DRIVE REPORT FROM 27.03.2026 to 28.03.2026

| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 9 |
| Gachibowli Tr PS | 00 |
| Narsingi Tr PS | 10 |
| Raidurgam Tr PS | 6 |
| Miyapur Tr PS | 26 |
| Kukatpally Tr PS | 10 |
| Balanagar Tr PS | 12 |
| Jeedimetla Tr PS | 16 |
| Patancheru Tr PS | 8 |
| KPHB Tr PS | 15 |
| Medchal Tr PS | 11 |
| RC Puram Tr PS | 15 |
| Kollur Tr PS | 00 |
| Total | 138 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 121 |
| 3 Wheeler | 5 |
| 4 Wheeler | 11 |
| Heavy vehicle | 1 |
| Total | 138 |


| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 0 |
| 18-20 | 1 |
| 21-30 | 51 |
| 31-40 | 49 |
| 41-50 | 25 |
| 51- 60 | 10 |
| 61 Above | 2 |
| Total | 138 |

| BAC Count | No of cases booked |
|---|---|
| 36 - 50 | 24 |
| 51-100 | 49 |
| 101-150 | 27 |
| 151-200 | 16 |
| 201-300 | 15 |
| 301-500 Above | 7 |
| Total | 138 |

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 29 (పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 138 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు , 121 ద్విచక్ర వాహనదారులు,05 ఆటోలు,11 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 116 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,15 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,07 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు.

మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -- 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం లో మొత్తం 403 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో00 మందికి జరిమానా, జైలు శిక్ష,00 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,403 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## వేసవిలో ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. లేదంటే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది..



వేసవి కాలంలో ప్రపంచవ్యాప్తంగా వడగాలుల తీవ్రత పెరుగుతోంది. వరుసగా కొన్ని రోజులు అధిక ఉష్ణోగ్రతలు కొనసాగితే, శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి మరింత కష్టపడాల్సి వస్తుంది. దీర్ఘకాలం వేడి ప్రభావానికి గురైతే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. 2025లో వెలువడిన పరిశోధనలు వడగాలులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రమాదాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తీవ్రమైన పరిస్థితుల్లో మరణాలను 33 శాతం వరకు తగ్గించడానికి ప్రత్యేక చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. వడగాలుల సమయంలో శరీరంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా శరీరం సుమారు 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నిలుపుకుంటుంది. కానీ వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సమతుల్యతను కాపాడుకోవడం కష్టమవుతుంది.వేడి ఎక్కువైతే డీహైడ్రేషన్ వస్తుంది..శరీరం చల్లబడటానికి ప్రధానంగా చెమట ద్వారా, చర్మానికి రక్తప్రసరణ పెంచడం ద్వారా పని చేస్తుంది. చెమట గ్రంథులు నీరు, లవణాలు విడుదల చేస్తాయి. ఈ చెమట ఆవిరైపోయే సమయంలో శరీరంలోని వేడి బయటకు వెళ్లిపోతుంది. అలాగే చర్మానికి దగ్గరగా ఉన్న రక్తనాళాలు విస్తరించి ఎక్కువ రక్తాన్ని పంపుతాయి. దీంతో వేడి బయటకు వెళ్ళే ప్రక్రియ వేగవంతమవుతుంది. ఈ రెండు ప్రక్రియలు కలిసి శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. అయితే ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు లేదా గాలి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సహజ శీతలీకరణ ప్రక్రియలు సమర్థవంతంగా పనిచేయవు. దీర్ఘకాలం వేడి ప్రభావం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదం పెరుగుతుంది. చెమట ద్వారా శరీరం నీటితో పాటు ఎలక్ట్రోలైట్స్‌ను కోల్పోతుంది. తగినంత ద్రవాలు తీసుకోకపోతే అలసట, తల తిరగడం, తలనొప్పి, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన డీహైడ్రేషన్ రక్తపోటు, రక్తప్రసరణపై ప్రభావం చూపి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.హీట్ ఎగ్జాషన్ స్థితి వస్తే..శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించలేకపోతే హీట్ ఎగ్జాషన్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. అధిక చెమట, బలహీనత, వాంతులు, కండరాల నొప్పులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశలో చర్మం చల్లగా, తడిగా అనిపించినప్పటికీ శరీరం లోపల వేడి ఎక్కువగా ఉంటుంది. సరైన చికిత్స లేకపోతే ఇది మరింత ప్రమాదకర స్థితికి దారితీస్తుంది. వడగాలుల సమయంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి వడదెబ్బ. ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కి పైగా పెరుగుతుంది. గందరగోళం, వేగంగా గుండె కొట్టుకోవడం, పొడిగా వేడిగా ఉండే చర్మం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది అత్యవసర వైద్య పరిస్థితి. దీనికి వెంటనే చికిత్స అవసరం అని వైద్యులు సూచిస్తున్నారు.అవయవాలు దెబ్బతినే ప్రమాదం..వడదెబ్బ వల్ల మెదడు, గుండె, కిడ్నీలు వంటి ముఖ్య అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అధిక వేడి గుండెపై కూడా ఒత్తిడిని పెంచుతుంది. శరీరాన్ని చల్లబరచడానికి గుండె ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అంతేకాకుండా వడదెబ్బ కారణంగా కిడ్నీలు కూడా ప్రభావితమవుతాయి. డీహైడ్రేషన్, రక్తప్రవాహం తగ్గిపోవడం వల్ల కిడ్నీల పనితీరు దెబ్బతింటుంది. రాత్రిపూట అధిక ఉష్ణోగ్రతల వల్ల నిద్రలో అంతరాయం కలుగుతుంది. దీని వల్ల చిరాకు, అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయి. దీర్ఘకాలిక వేడి మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపి ఒత్తిడి, మూడ్ మార్పులకు కారణమవుతుంది. వడగాలుల కారణంగా ఇలా మొత్తం శరీరం అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వైద్యులు తెలియజేస్తున్నారు.వడగాలుల నుంచి రక్షణ అవసరం..కనుక వడగాలుల సమయంలో రక్షణ కోసం సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. దాహం లేకపోయినా తరచూ నీరు తాగాలి. తేలికపాటి, సడలించిన దుస్తులు ధరించాలి. మధ్యాహ్నం వేడి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం నివారించాలి. ఫ్యాన్లు, ఏసీ, చల్లని ప్రదేశాలు ఉపయోగించాలి. చల్లని స్నానాలు కూడా శరీరాన్ని చల్లబరుస్తాయి. పిల్లలు, వృద్ధులు, పెంపుడు జంతువులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. వీరు వేడి ప్రభావానికి త్వరగా గురవుతారు. హీట్‌వేవ్‌లు శరీర ఉష్ణోగ్రత నియంత్రణను ప్రభావితం చేసి డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదాలకు దారితీస్తాయి. కనుక జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. వేడి ప్రభావాన్ని అర్థం చేసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలను నివారించవచ్చు. తీవ్రమైన వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని వైద్యులు చెబుతున్నారు.

# గడి బురుజులు వాటి ఖాళీ స్థలాల రక్షణకు కోరుట్ల ప్రజలు ముందుకు రావాలి....

**-చరిత్రను కాపాడితేనే భవిష్యత్‌కు భరోసా -**

**-సామాజిక కార్యకర్త ముజీబుర్ రహమాన్**



**కోరుట్ల :మార్చి 29 (పీపుల్స్ న్యూస్)** శతాబ్దాల చరిత్రను సాక్షిగా నిలబెట్టుకున్న కోరుట్ల పట్టణంలోని గడి బురుజులు, వాటి చుట్టుప్రక్కల ఉన్న ఖాళీ స్థలాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై అక్రమార్కుల కళ్ళల్లో పడుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పట్టణ అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరిగే భారీ స్థాయి జనసమీకరణ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మేధావులు,నాయకులు,యువత పాల్గొని ఒకటై గడి బురుజులు, వాటి ఖాళీ స్థలాల పరిరక్షణకు బలమైన స్వరాన్ని వినిపించి వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ సందర్భంగా పట్టణ మైనారిటీ సీనియర్ నాయకులు ముజిబుర్ రహమాన్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కడా చూసిన పేదల ప్రజల భూములు , ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదిగి నాయకులుగా చాలామణి అవుతూ , రాజకీయ ముసుగులో ప్రజా సేవా పేరుతో కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి పేద ప్రజల భూములను, ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం ఒక ట్రెండ్ గా మారిపోయిందనీ అన్నారు.ప్రస్తుతం అక్రమార్కుల కన్ను గడి బురుజులు, వాటి ఖాళీ స్థలాలపై పడిందని వీటిని ఆక్రమించుకోవడానికి నకిలీ దస్తావేజులతో సిద్ధమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గడి బురుజులు కేవలం రాళ్ల కట్టడాలు కాదని, అవి మన సంస్కృతి, సంప్రదాయం, చరిత్రకు ప్రతీకలని, గతంలో ఈ గడి బురుజులు పట్టణ రక్షణలో కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం అవి కబ్జాకు సిద్ధంగా ఉండడం బాధాకరమని చారిత్రక సంపదను కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా. గడి బురుజుల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలను కబ్జాదారుల నుండి రక్షించడమే కాకుండా,అక్రమ నిర్మాణాలు చేయడం వంటి చర్యలను సైతం వెంటనే ఆపాలని అన్నారు. ఆలస్యం జరిగితే భవిష్యత్తులో ఈ చారిత్రక కట్టడాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గడి బురుజులకు సంబంధించిన భూములను ప్రభుత్వం సక్రమంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం ద్వారా చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, అలాగే ఒక పార్కును అభివృద్ధి చేస్తే పట్టణ ప్రజలకు విశ్రాంతి, వినోదం కోసం మంచి వేదికగా మారుతుందని పేర్కొన్నారు.అదే విధంగా దసరా, దీపావళీ, మొహర్రం వంటి పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా కొంత భూమిని కేటాయిస్తే అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇది సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.గడి బురుజుల పరిరక్షణతో పాటు వాటి చుట్టూ ఉన్న భూములను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించడం ద్వారా పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ విషయంలో అధికారులు ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల మద్దతుతో గడి బురుజులను కాపాడి, భవిష్యత్ తరాలకు అందించడం అందరి బాధ్యత అని పునరుద్ఘాటించారు.

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం

**సిఐడి అదనపు డిజిపి చారు సిన్హా**



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మార్చి 29 (పీపుల్స్ న్యూస్)** రాజీ పడదగ్గ నేరారోపణలు, సివిల్ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందని సిఐడి అదనపు డిజిపి చారు సిన్హా వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో రికార్డు స్థాయిలో 1,44,251 కేసులు పరిష్కారం కావడం విశేషమని ఆమె వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు తొలుత మార్చి 14న జరగాల్సిన ఈ అదాలత్, మార్చి 28వ తేదీకి రీషెడ్యూల్ జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన లోక్ అదాలత్ కంటే ఈసారి 37.14 శాతం అధికంగా కేసులు పరిష్కారమయ్యాయని, అంటే దాదాపు 39,069 కేసులు అదనంగా పరిష్కారం అయ్యాయని ఆమె వివరించారు. ఈసారి లోక్ అదాలత్‌లో కేవలం సాధారణ కేసులే కాకుండా, సైబర్ నేరాల బాధితులకు సైతం పెద్దపీట వేశామని చారు సిన్హా తెలిపారు. మొత్తం 4,635 సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించి, బాధితులకు సుమారు ?24.95 కోట్ల నగదును తిరిగి అందజేయగలిగామని ఆమె హర్షం వ్యక్తం చేశారు. వీటితో పాటు 21,388 రాజీ పడదగ్గ ఎఫ్.ఐ.ఆర్ కేసులు, 57,343 ఈ-పెట్టీ కేసులు, 60,094 మోటార్ వాహన చట్టం ఉల్లంఘన కేసులు మరియు 791 విపత్తు నిర్వహణ సంబంధిత కేసులను విజయవంతంగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ క్రతువులో హైదరాబాద్ యూనిట్ 15,719 కేసుల పరిష్కారంతో అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానాల్లో మల్కాజిగిరి, సిద్దిపేట, రామగుండం మరియు నల్గొండ జిల్లాలు నిలిచాయని ఆమె వెల్లడించారు. లోక్ అదాలత్ విజయవంతం కోసం పోలీస్ యంత్రాంగం మార్చి 19 నుంచే కసరత్తు ప్రారంభించి, అర్హత ఉన్న కేసులను గుర్తించి ఇరు పక్షాలకు నోటీసులు అందజేసిందని అదనపు డిజిపి వివరించారు. న్యాయ వ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య నెలకొన్న సమన్వయం వల్లే ఈ విజయం సాధ్యమైందని, దీనివల్ల కక్షిదారులకు కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా సమయం, ధనం ఆదా అవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సిఐడి అడిషనల్ డిజిపి చారుసిన్హా సూచించారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తెలంగాణ పోలీసులు భారీ ఊరట

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా సైబర్ నేరాల బాధితులకు రూ. 24.91 కోట్ల రీఫండ్: సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్.**




**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, మార్చి 29 (పీపుల్స్ న్యూస్) :** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తెలంగాణ పోలీసులు భారీ ఊరటనిచ్చారు. 2026 సంవత్సరపు జాతీయ అదాలత్ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న బాధితులకు వారి సొమ్మును తిరిగి ఇప్పించడంలో ఘన విజయం సాధించారు. ఈ మెగా లోక్ అదాలత్ ద్వారా మొత్తం 4,627 మంది బాధితులకు రూ. 24.91 కోట్ల నగదును రీఫండ్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, వివిధ బ్యాంకులు, డిజిటల్ పేమెంట్ సంస్థలతో సమన్వయం చేసుకుని, అన్ని కమిషనరేట్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లతో కలిసి ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలోనే రికార్డు స్థాయిలో రికవరీ సాధించామని, ముఖ్యంగా టీజీసీఎస్‌బీ ప్రధాన కార్యాలయం పరిధిలో 87 మంది బాధితులకు రూ. 5.64 కోట్లు తిరిగి ఇప్పించినట్లు శిఖా గోయల్ వివరించారు. అలాగే మల్కాజిగిరి విభాగం రూ. 4.79 కోట్లు (832 మంది బాధితులు), హైదరాబాద్ విభాగం రూ. 3.99 కోట్లు (553 మంది బాధితులు) రికవరీ చేసి అగ్రస్థానంలో నిలిచాయని తెలిపారు. సైబరాబాద్, సంగారెడ్డి విభాగాలు చెరి రూ. 1.52 కోట్లను బాధితులకు చేరవేశాయని ఆమె వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే 2026లో సైబర్ నేరాల పట్ల స్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేశామని, లోక్ అదాలత్ వంటి వ్యవస్థీకృత మార్గాల ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 53,434 మంది బాధితులకు ఏకంగా రూ. 399.06 కోట్ల మొత్తాన్ని రీఫండ్ చేయించినట్లు డైరెక్టర్ వెల్లడించారు. 2023లో రూ. 8.3 కోట్లుగా ఉన్న రీఫండ్ విలువ, 2024లో రూ. 183.9 కోట్లకు, 2025లో రూ. 183 కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం 2026లో కేవలం మూడు నెలల్లోనే రూ. 24.91 కోట్లు సాధించడం తమ నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. యూపీఐ మోసాలు, పెట్టుబడి పథకాల పేరుతో జరిగే స్కామ్‌లు, ఐడెంటిటీ ఫ్రాడ్స్ వంటి వాటిపై బ్యాంకులు మరియు న్యాయవ్యవస్థతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఆమె వివరించారు. ఇదే క్రమంలో ప్రజలు సైబర్ జాగ్రత్తలు పాటించాలని శిఖా గోయల్ విజ్ఞప్తి చేశారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు, పిన్ నంబర్లు, బ్యాంకింగ్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయవద్దని, కేవలం అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే కస్టమర్ కేర్ నంబర్లను ధ్రువీకరించుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఒకవేళ మోసపోయినట్లు గుర్తిస్తే వెంటనే '1930' నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. నేరం జరిగిన వెంటనే (గోల్డెన్ అవర్) స్పందిస్తే పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, తెలంగాణను సైబర్ సురక్షిత రాష్ట్రంగా మార్చేందుకు తమ బ్యూరో నిరంతరం శ్రమిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు.

## సీసీటీవీ కెమెరా వైర్ అనుకుని కేబుల్ వైర్ కట్ చేసింది

**రాజమండ్రి, మార్చి 29:** జస్ట్ సీసీటీవీ కెమెరా వైర్ కట్ చేయబోయి.. పొరపాటున కేబుల్ వైర్ కట్ చేసింది. తన ఇంట్లో దొంగలు పడి160 గ్రాముల బంగారాన్ని దోచుకెళ్లిపోయారంటూ కట్టుకథ అల్లింది. సీసీ టీవీ కెమెరా వైర్ కట్ చేశాగా.. ఇక తాను ఎవరికి దొరకనని అనుకుంది. కానీ తన ఇంట్లో బంగారం చోరీ జరగడం.. ఆ తర్వాత జరిగిన తతంగమంతా సీసీ టీవీ కెమెరాలో రికార్డు అయింది. దీంతో పోలీసులకు చిక్కి జైలులో ప్రస్తుతం ఊచలు లెక్కిస్తోంది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ సమీపంలోని కాపవరం శివారులో ఒక ఇంట్లో ఎం. పద్మ అనే మహిళ నివసిస్తోంది. ఆమె పిల్లలు ఇద్దరు విదేశాల్లో స్థిరపడ్డారు. గురువారం (26-03-26) అర్ధరాత్రి తన ఇంట్లో దొంగలు పడి 160 గ్రాముల బంగారం దోచుకెళ్లారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.తాను నిద్రలో ఉండగా ముగ్గురు దుండగులు ముసుగులు ధరించి ఇంట్లోకి వచ్చారని.. మరో వ్యక్తి బయట కాపలాగా ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొంది. వారి అలికిడితో తాను నిద్ర లేచానని పేర్కొంది. దుండగులు తన కాళ్లు చేతులు తాళ్లతో కట్టేశారని చెప్పింది. తన ఇంట్లోని లక్షల విలువైన 160 గ్రాముల బంగారాన్ని వారు దోచుకెళ్లారని చెప్పింది. అంతేకాకుండా.. తన ఇంట్లో దొంగలు గుడ్లు వండుకొని.. అన్నం కూడా తిన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆమె ఇంటిలోని సీసీ టీవీ కెమెరాలనే కాకుండా.. ఆ పరిసరాల్లోని సీసీ టీవీ కెమెరాలను సైతం పోలీసులు జల్లెడ పట్టారు.

## ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదు




**అమరావతి, మార్చి 29:** ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు అనేక సమస్యలు ఎదుర్కొనా ్నరని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి మాత్రం తగ్గలేదని తెలిపారు. తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆది వారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నా యుడు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..'అనేక సంక్షేమ కార్యక్రమాలు పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ గుర్తిస్తాం.. గౌరవిస్తాం. అలక వీడాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. మీరు అలిగితే పార్టీతో పాటు రాష్ట్ర ప్రజలు నష్టపోతారు. జగన్‌కు ఈ మధ్య క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు వచ్చింది. వచ్చే కంపెనీలను తానే తెచ్చానని జగన్ చెప్పుకుంటున్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేశాం' అని అన్నారు.ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్ఈ కార్యక్రమంలో టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ రథయాత్ర, సంక్షేమ కార్యక్రమాలు, విధాన నిర్ణయాలు వివరిస్తూ వీడియో సాగింది. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చిన కార్యక్రమాలతో వీడియో ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉంది. పార్టీ కోసం లోకేశ్ చేసిన కృషి, పాదయాత్రతో పాటు 2019-24 మధ్య జరిగిన హింస, దౌర్జన్యాలు వివరిస్తూ వీడియో ఉంది. చంద్రబాబు, సీనియర్ నేతలపై కేసులు, అరెస్టుల తీరును వివరిస్తూ వీడియో సాగింది. వీడియో ప్రెజెంటేషన్‌లో వైఎస్ వివేకా హత్య అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది.

## ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన
# తత్వ గ్లోబల్ స్కూల్!

- పెద్దోడికి ఒక న్యాయం... పెడోడికి ఒక న్యాయమా..?
- 127 లో రెండు ఎకరాలకు పైగా కట్ గా చేసిన

తత్వ గ్లోబల్.!










**కుత్బుల్లాపూర్ : మార్చి 29 (పీపుల్స్ న్యూస్)**

విద్యాబుద్ధులు నేర్పి, సమాజాన్ని సంస్కరించాల్సిన పాఠశాలే అక్రమాలకు తెగబడుతున్న సంఘటన వెలుగులోకి వస్తోంది. కుత్బుల్లాపూర్ మండలం బాలాజీ లేఔట్ పరిధిలోని సర్వే నంబర్ 127లో సుమారు రెండు ఎకరాల 32 గుంటల ప్రభుత్వ భూమిని ఏకంగా "తత్వ గ్లోబల్ స్కూల్ " యాజమాన్యం కబ్జా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్థానికుల సమాచారం ప్రకారం, గతంలో రెవెన్యూ అధికారులు స్థలాన్ని తనిఖీ చేసి ఇది ప్రభుత్వ భూమేనని గుర్తించినప్పటికీ, ఇప్పటివరకు ఆ భూమిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకోకపోవడంపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. "తత్వ గ్లోబల్ స్కూల్" పేరిట నడుస్తున్న విద్యాసంస్థ ఈ భూమిని తమ అవసరాలకు వినియోగిస్తూ, చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి ఆక్రమణను మరింత బలపరచిందని ఆరోపణలు ఉన్నాయి.ఈ భూమి విలువ కోట్ల రూపాయలు ఉంటుందని పేర్కొంటున్న స్థానికులు, ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి జరిగిన ఈ ఆక్రమణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

**పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి ఒక న్యాయమా...?**

ప్రభుత్వ భూమిని కాపాడుతామంటూ ఊదర గొట్టే అధికారులు అసలు క్షేత్రస్థాయిలో వారు పని చేస్తున్నారా.. ? అని ప్రజలు మండిపడుతున్నారు. తత్వ గ్లోబల్ స్కూల్ పేరుతో సుమారు 2.32 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్ద సంస్థలు భూములను కబ్జా చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, అదే సమయంలో పేదలు 60 గజాల్లో గుడిసె వేసుకుంటే వారిపై మాత్రం కఠిన చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."కార్పొరేట్ సంస్థకి ఒక న్యాయం.. పేదోడికి ఒక న్యాయమా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారుల వైఖరిపై కూడా వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
అక్రమంగా ఆక్రమించిన భూమిని తక్షణమే తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని, ఆ ప్రదేశాన్ని కంచె వేసి ప్రభుత్వ భూమిగా గుర్తిస్తూ స్పష్టమైన బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## 'ఇక అమరావతిని ఏ శక్తి కదిలించలేదు' – శాసనసభ ఏకగ్రీవ ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన రైతులు



**అమరావతి:** ఏకైక రాజధానిగా శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడంపై రాజధాని రైతులు, మహిళలు హర్షం చేశారు. ఇక రాజధానిని ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్లో రాజధాని తీర్మానం త్వరగా ఆమోదం పొందేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి కోసం చేసిన ఐదేళ్ల పోరాట ఫలితం ఇప్పుడు కనిపించడం సంతోషంగా ఉందన్నారు.'ఇక అమరావతిని ఏ శక్తి కదిలించలేదు' – శాసనసభ ఏకగ్రీవ ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన రైతులుఅమరావతి రాజధానిగా కూటమి ప్రభుత్వం తీర్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్?లో ఈ బిల్లు ఏప్రిల్ 2వ తేదీలోగా ప్రవేశపెట్టాలని ఆశిస్తున్నారు. గత 5 ఏళ్లు రాక్షస పాలనలో నిద్రలేని రాత్రులు ఎన్నో గడపామన్నారు. అదే విధంగా మరెన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని అన్నారు. దానికి తగిన ఫలితం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినందుకు ఎంతో ఆనందంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇక అమరావతిని ఏ శక్తి కదిలించలేదని రైతులు అన్నారు."ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఇంకా ఎవరూ మార్చలేని విధంగా తీర్మానం చేశారు. అమరావతి మీద విషం చిమ్మాలన్నా, అమరావతిని నిర్వీర్యం చేయాలన్నా ఆలోచన కూడా చేయాలేని పరిస్థితి. అమరావతికి చట్టబద్ధత కల్పించడం గొప్పవిషయం. సీఎం చంద్రబాబు వల్లే ఇదంతా సాధ్యం అవుతుంది . " – రైతులు, అమరావతిహర్షం వ్యక్తం చేస్తున్న రైతులు : అమరావతి పై అసెంబ్లీ తీర్మానాన్ని రాజధాని రైతులు సందర్శకుల గ్యాలరీ నుంచి వీక్షించారు. అసెంబ్లీ వాయిదా అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూములిచ్చిన రైతులకు, జేఏసీ ప్రతినిధులకు శాసనసభ తీర్మానం ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించారు. అమరావతి చట్టబద్ధతకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం పొందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో హ్యాష్ ట్యాగ్ హిస్టారిక్ అమరావతి రిసొల్యూషన్ ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.కేంద్రానికి తీర్మానం: అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానం ఆమోదం అనంతరం శాసనసభను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరవధికంగా చారిత్రాత్మక తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ కేంద్రానికి పంపించింది. తీర్మానాన్ని కేంద్ర హోంమంత్రి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌లకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెంటనే పంపించారు. తీర్మానం ప్రతులను హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ పంపించారు.

## అమరావతి బిల్లుకు చట్టబద్ధత.. అమిత్ షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు..



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లుకు చట్ట బద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చర్చించారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ సమావేశాల్లోనే పెట్టి ఆమోది 2ంచాలని వెంకయ్య కోరారు. అమరావతికి 2015లో మోదీ శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా అమిత్‌షాకు గుర్తుచేసినట్టు వెంకయ్య తెలిపారు అమరావతి అభివృద్ధికి కేంద్రం ఆర్థిక సాయం కూడా చేసిందని, భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని హోంమంత్రి అమిత్ షా కి వెంకయ్య విజ్ఞప్తి చేశారు. తన విజ్ఞప్తికి అమిత్ షా సానుకూలంగా స్పందించారని వెంకయ్య నాయుడు తెలిపారు. తన మంత్రిత్వ శాఖ నుంచి అన్నీ క్లియర్ అయ్యాయని, కేబినెట్‌లో పెట్టి ఆమోదించడం ఒక్కటే మిగిలిందని అమిత్ షా చెప్పినట్టు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన డాక్టర్ కుటుంబం.. అసలేం జరిగిందంటే




**పల్నాడు జిల్లా:** నరసరావుపేటలో కుటుంబం మట్మొత్తం ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. నాదెండ్ల మండలం సాతులూరుగా చెందిన ఓ డాక్టర్ కుటుంబం ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధపడింది. ఏం కష్టమొచ్చిందో తెలియదు కానీ మూడేళ్ల చిన్నారితో సహా భార్యాభర్తలిద్దరూ బలవన్మరణా నికి యత్నించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన డాక్టర్ గోపి కుటుంబం మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో నివాసం ఉంటోంది.భోపాల్ ఎయిమ్స్ ఆస్పత్రిలో గోపి డాక్టర్‌గా అతని భార్య శంకర కుమారి నర్సుగా పని చేస్తున్నారు. వారికి మూడేళ్ల చిన్నారి మౌనిక ఉంది. బాధిత కుటుంబం నిన్న(శనివారం) రాత్రి భోపాల్ నుంచి నరసరావుపేటకి వచ్చింది. వారంతా దినేశ్ గ్రాండ్ లాడ్జిలో రూమ్ తీసుకున్నారు. అనంతరం ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ ఘటనలో శంకర కుమారి, చిన్నారి మౌనిక మృతిచెందారు. గోపి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. గమనించిన లాడ్జి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు.. గోపిని వెంటనే నరసరావుపేట ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆ గదిని నిశితంగా పరిశీలించారు. మత్తు ఇంజెక్షన్ తీసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. మృతదేహాలను సైతం నరసరావుపేట ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికులను కన్నీటిపర్యంతం చేసింది. అయితే, కుటుంబం మట్మొత్తం ఆత్మహత్యాయత్నం చేసుకునేంత కష్టం ఏం వచ్చిందా? అని పోలీసులు, స్థానికులు చర్చించుకుంటున్నారు.

## తిరుమల హోటళ్లపై యుద్ధ ప్రభావం – అన్నప్రసాద కేంద్రాలకు పెరిగిన భక్తుల తాకిడి



**తిరుమల :**క్షేత్రం! నిత్యం లక్షల్లో వచ్చే భక్తజనం! వారిని ఆకట్టుకునేలా కొండపైనే ప్రైవేట్ హోటళ్లు, పాస్ట్ ఫుడ్ సెంటర్లు. నిత్యం కళకళలాడే ప్రైవేట్ హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు యుద్ధం కారణంగా ఇప్పుడు విలవిలలాడుతున్నాయి. సగానికిపైగా మూతపడ్డాయి. అయినా శ్రీవారి భక్తులు మాత్రం ఆహారానికి ఇబ్బందిపడటం లేదు. టీటీడీ అన్నప్రసాద కేంద్రాలు వారి ఆకలి తీర్చుతున్నాయి. ఎంతమంది భక్తులు వచ్చినా అన్నప్రసాద వితరణకు ఆటంకం లేకుండా టీటీడీ ముందస్తు చర్యలు తీసుకుంటోంది.తిరుమల హోటళ్లపై యుద్ధ ప్రభావం – అన్నప్రసాద కేంద్రాలకు పెరిగిన భక్తుల తాకిడి పశ్చిమాసియా యుద్ధం కారణంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా తగ్గింది. ఈ నెల 5 నుంచి ఏజెన్సీలు తిరుమలకు గ్యాస్ సరఫరాను 50 శాతానికిపైగా తగ్గించాయి. రోజూ 400 నుంచి 500 వాణిజ్య సిలిండర్లు తిరుమలకు సరఫరా అవుతుంటే యుద్ధం ప్రభావం వల్ల ఆ సంఖ్య 200 నుంచి 250కు పడిపోయింది. గ్యాస్ కొరతతో తిరుమలలోని 150 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఇప్పటికే 40కి పైగా మూతపడ్డాయి. తెరిచి ఉన్న మిగిలిన హోటళ్లు ఉదయం, సాయంత్రం అల్పాహారాలు మాత్రమే అందుబాటులో ఉంచారు. మరికొన్ని హోటళ్లలో గ్యాస్ ఆదాలో భాగంగా మెనూలో మార్పులు చేశారు. గ్యాస్ ఎక్కువ అవసరమయ్యే పదార్థాలను మెనూ నుంచి తీసేశారు.
ఉచిత అన్నప్రసాద కేంద్రాల వైపు భక్తులు : ప్రైవేట్ హోటళ్లలో కోరుకొన్న ఆహారపదార్థాలు అందుబాటులో లేకపోవడంతో భక్తుల టీటీడీ ఉచిత అన్నప్రసాద కేంద్రాల వైపు వెళుతున్నారు. తరిగొండ వెంగమాంబ కేంద్రంలో రద్దీ అనూహ్యంగా పెరిగింది. గత ఏడాది మార్చి 16 నుంచి 25వ తేదీ మధ్య పది రోజుల్లో 5 లక్షల 95 వేల మంది మధ్యాహ్నం, రాత్రి భోజనం చేశారు. ఈ ఏడాది సరిగ్గా ఇదే పది రోజుల్లో ఆ సంఖ్య ఏకంగా 7 లక్షల 41 వేల 340కి చేరింది. గతేడాదితో పోలిస్తే ఒక్క మధ్యాహ్నం, రాత్రి భోజనం స్వీకరించిన భక్తుల సంఖ్యే ఏకంగా లక్షా 46 వేలకు పైగా పెరిగింది. ఇక అల్పాహారం తీసుకున్న వారి సంఖ్య కూడా లక్షా 32 వేలు దాటింది.అన్నప్రసాద వితరణకు ఎలాంటి ఢోకా లేదు : ఒకవైపు గ్యాస్ కొరత మరోవైపు భక్తుల రద్దీ పెరుగుతుండటంతో టీటీడీ అప్రమత్తమైంది. ఎల్పీజీ నిల్వలను ఎప్పటికప్పుడు టీటీడీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ, వకుళమాత, శ్రీఅక్షయ కేంద్రాల్లో ప్రసాదాల తయారీకి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. టీటీడీకి నిరంతరాయంగా ఎల్పీజీ సరఫరా చేయాలని ×ూజూకు విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం గ్యాస్ సరఫరా యథావిధిగా కొనసాగుతుండటంతో ఎంత మంది భక్తులు వచ్చినా అన్నప్రసాద వితరణకు ఎలాంటి ఢోకా లేదని టీటీడీ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

సోమవారం, మార్చి 30, 2026

పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# డబ్ల్యూటీలో భారత్ దీటైన వైఖరి- చైనా నేతృత్వంలోని ఐఎఫ్‌డీ ఒప్పందానికి నో చెప్పిన ఇండియా



: ప్రపంచ వాణిజ్య సంస్థ ( 14వ మంత్రివర్గ సమావేశంలో భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టంగా వెల్లడించింది. చైనా నేతృత్వంలో ముందుకు వస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ ఫర్ డెవలప్మెంట్ (ఐఎఫ్‌డీ) ఒప్పందాన్ని డబ్ల్యూటీఓలో ఫ్రేమ్‌వర్క్‌లో చేర్చడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ఒప్పందం డబ్ల్యూటీఓ ప్రాథమిక సూత్రాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. పారదర్శకత పేరుతో వాణిజ్య ప్రతీకార చసమర్థించుకూడదని పేర్కొన్నారు.'మహాత్మా గాంధీ సత్య సిద్ధాంతం నుంచి ప్రేరణ తీసుకుని నిజయం కోసం ఒంటరిగానై నిలబడటానికి భారత్ సిద్ధంగా ఉంది. ఐడీఎఫ్ ఒప్పందాన్ని అనెక్స్-4 కింద డబ్ల్యూటీఓలో చేర్చడాన్ని భారత్ అంగీకరించలేదు. డబ్ల్యూటీఓ ఒప్పందం లోని అనెక్స్?4లో ఉన్న బహుళపక్ష వాణిజ్య ఒప్పందాలు అన్ని సభ్య దేశాలకు తప్పనిసరి కావు. వాటిని అంగీకరించిన దేశాలకు మాత్ర మే వర్తిస్తాయి. అందుకే అలాంటి ఒప్పందాలను డబ్ల్యూటీఓలో చేర్చడం అనేది సంస్థ ప్రాథమిక సూత్రాలను దెబ్బతీస్తుందని భారత్ భావిస్తోంది' అని పీయూశ్ గోయల్ తెలిపారు.నిర్మాణాత్మక చర్చలకు భారత్ సిద్ధం(ఇక డబ్ల్యూటీఓ సంస్కరణ చర్చల్లో భాగంగా బహుళపక్ష వాణిజ్య ఒప్పందాలపై చట్టపరమైన రక్షణలు, మార్గదర్శకాలు అవసరమని గోయల్ సూచిం చారు. ఇలాంటి ఒప్పందాలు డబ్ల్యూటీఓలో విభజనకు దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల ముందుగా చట్టపరమైన భద్రతా చర్యలు, స్పష్టమైన నియమాలు అవసరమని పేర్కొన్నారు. అదే సమయంలో డబ్ల్యూటీఓ సంస్కరణ అజెండా కింద నిర్మాణాత్మక చర్చలకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు.గతంలో అబుదాబిలో జరిగిన 13వ మంత్రివర్గ సమావేశంలో కూడా భారత్? ఇదే అంశంపై తన అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2017లో చైనా, మరికొన్ని దేశాలు ఈ ఐఎఫ్‌డీ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చా యి. ముఖ్యంగా చైనా పెట్టుబడులపై ఆధారపడే దేశాలు, సార్వభౌమ సంపద నిధులు కలిగిన దేశాలు ఈ ఒప్పందానికి మద్దతు ఇస్తున్నాం ౘ.'పారదర్శకతతో వాణిజ్య ప్రతీకారం వద్దు'ఇదే సమయంలో పారదర్శకత అనే అంశాన్ని వాణిజ్య ప్రతీకారానికి ఆయుధంగా ఉపయోగిం చకూడద ని డబ్ల్యూటీఓ సభ్య దేశాలకు భారత్ హెచ్చరించింది. టెక్నికల్ బారియర్స్ టు ట్రేడ్ ఒప్పందంలో భాగంగా సభ్య దేశాలు తమ వాణిజ్య విధానాలు, సబ్సిడీలు, నియంత్రణ చర్యలపై సమాచారం పంచుకోవాల్సి ఉంటుందని తెలిపింది. పారదర్శకత అవసరం అనేది అందరూ అంగీకరిస్తున్నప్పటికీ, దాన్ని అమలు చేసే విధానం కీలకమని భారత్ పేర్కొంది. సమాచారం అందించలేకపోతే శిక్షలు విధించడం వంటి చర్యలు తగవని అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడు తున్నాయి. చాలా దేశాలకు అవసరమైన సాంకేతిక సామర్థ్యం లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని భారత్ వెల్లడించింది. అందుకే, అన్ని దేశాలు సమానంగా తమ బాధ్యతలను నిర్వర్తించగలిగే లా సామర్థ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని భారత్ సూచించింది. ఇది లేకుండా పారదర్శకత పేరుతో ఒత్తిడి తేవడం అన్యాయం అవుతుందని పేర్కొంది.ఇక డబ్ల్యూటీఓ సంస్కరణల్లో భాగంగా కఠినమైన పారదర్శకత నియమాలను తీసుకురావాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. సబ్సిడీలు, టారిఫ్‌లు, విధాన మార్పులపై సమాచారం సమయానికి ఇవ్వడంలేదని అనేక దేశాలను ఆరోపిస్తోంది. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ విషయంలో తమ ఆందోళనలను వ్యక్తం చేస్తున్నాయి.మార్చి 27న జరిగిన 'లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్' అంశంపై జరిగిన సమావేశంలో కూడా ఈ విషయాన్ని పీయూశ్ గోయల్ ప్రస్తావించారు. డబ్ల్యూటీఓలో సమాన అవకాశాలు ఉండేలా అన్ని దేశాలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుని, ఉపాధి అవకాశాలు సృష్టించుకునేలా మద్దతు అవసరమని పేర్కొన్నారు.ఇక సదస్సు సందర్భంగా పియూశ్ గోయల్ కెనడా వాణిజ్య మంత్రితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించి, ఫ్రీ ట్రేడ్ ఒప్పందంపై జరుగుతున్న చర్చలను సమీక్షించారు. అలాగే ఒమాన్ వాణిజ్య శాఖ ప్రతినిధులతో కూడా సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.

# దద్దరిల్లిన సుక్మా అడవులు.. ఓ మావోయిస్టు మృతి



**ఛత్తీస్‌గఢ్:** సుక్మా జిల్లా అడవులు తుపాకుల మోతతో మరోసారి దద్దరిల్లాయి. పోలంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందినట్లు సమాచారం. పోలంపల్లి అటవీ ప్రాంతంలో మావోలు ఉన్నారని భద్రతా దళాలకు సమాచారం అందింది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా దళాలు వెంటనే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో వారికి మావోలు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల నుంచి కాల్పులు మట్నదలయ్యాయి. ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతిచెందినట్లు వార్తలు వస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆపరేషన్ కగార్ చేపట్టి 2026 మార్చి నెలాఖరు నాటికి మావోలు లేకుండా చేయాలని నిర్ణయించింది. భద్రతా దళాలను రంగంలోకి దింపి వరుస ఎన్‌కౌంటర్లతో వందల మందిని హతమార్చింది. దీంతో వేల మంది తుపాకులు వదిలి జనజీవన ప్రవంతిలో కలిసేందుకు అడవులు వదిలి బయటకు వచ్చారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు, అగ్రనేతలు వంటి వారు ఉండడం విశేషం.మరోవైపు మార్చి 30న లోక్ సభలో నక్సలిజం నిర్మూలనపై చరిత్రాత్మక చర్చ జరగనుంది. లోక్‌సభలో రూల్ 193 కింద స్వల్పకాలిక చర్చ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే చర్చను ప్రారంభించి నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భద్రతాపరమైన చర్యలు, ఆయా ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను సభ దృష్టికి తీసుకురానున్నారు.

# శోభాయాత్ర సందర్భంగా.. గాలిలోకి కాల్పులు జరిపిన బీజేపీ ఎమ్మెల్యే



**భువనేశ్వర్:** శోభాయాత్ర సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అందరినీ భయభ్రాంతులకు గురి చేశారు. గన్‌తో గాలిలోకి కాల్పులు జరిపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు. ఆ ఎమ్మెల్యేతో పాటు ఆయన వ్యక్తిగత భద్రతా అధికారిపై కేసు నమోదు చేశారు. బీజేపీ పాలిత ఒడిశాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం శ్రీరామనవమి సందర్భం గా బలంగీర్ జిల్లాలో శోభాయాత్ర నిర్వహిం చారు.కాగా, టిట్లాగఢ్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే నవీన్ కుమార్ జైన్ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ప్యాంటు జేబు నుంచి గన్ తీసి గాలిలోకి కాల్పులు జరిపారు. దీంతో శోభాయాత్రలో పాల్గొన్న వందలాది భక్తులు, స్థానికులు భయాందోళన చెందారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యి ంది.మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు స్పందించారు. బీజేపీ ఎమ్మెల్యే నవీన్ కుమార్ జైన్‌తో పాటు ఆయన వ్యక్తిగత భద్రతా అధికారి (పీఎస్‌వో) ప్రేమ్‌చంద్ నాగ్‌పై కేసు నమోదు చేశారు. ఆ గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పీఎస్‌వోపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నామ ని, సస్పెండ్ చేశామని బలంగీర్ ఎస్పీ అభిలాష్ తెలిపారు. ఎమ్మెల్యే భద్రతా విధుల నుంచి ఆ పీఎస్‌వోను తొలగించినట్లు వెల్లడించారు.

# దేశంలో గ్యాస్ సమస్య! ఇకపై పెళ్లిళ్లకు రెండు సిలిండర్లే- ఆందోళనలో వినియోగదారులు

దేశంలో ప్రస్తుతం పెట్రోలు, డీజిల్, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ఓవైపు స్పష్టం చేస్తుండగా, మరోవైపు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. సరఫరాలో అంతరాయం కలగవచ్చని ఆందోళన రాష్ట్రంలో ఒకే కుటుంబానికి సంబం ధించిన పేర్లపై రెండు కంటే ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు గుర్తించిన సందర్భాలు పెరిగి నట్లు అధికారులు తెలిపారు. ఆ కనెక్షన్లను గృహ అవసరాలకు కాకుండా వ్యాపార అవసం ాలకు వినియోగిస్తున్నారని వెల్లడించారు. దీని వల్ల నిజంగా అవసరమున్న వినియోగదారులకు సరఫరాలో అంతరాయం కలగవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారిపై కఠిన చర్యలుప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర్ణయం



తీసుకుంది. ఇకపై ఒక కుటుంబంలో రెండు కంటే ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఆ చర్యల ద్వారా గ్యాస్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని, అవసరమైన వారికి సమయానికి సిలిండర్లు అందుతాయని అధికారులు భావిస్తున్నారు. ఆహార సరఫరా శాఖ కార్యదర్శి ఆనంద్ స్వరూప్ మాట్లాడుతూ, "గ్యాస్ సరఫరా వ్యవస్థను సమతుల్యం చేయడం మా ప్రధాన లక్ష్యం. దుర్వినియోగం, అక్రమ వినియోగాన్ని అరికట్టడం ద్వారా నిజమైన వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది" అని తెలిపారు. ఎంత మంది ఉన్నా రెండు సిలిండర్లే!ఇక పెళ్లిళ్లు, ఇతర పెద్ద కార్యక్రమాల విషయంలో కూడా ప్రభుత్వం కొత్త నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం విస్తృత చర్చకు దారితీస్తోంది. తాజా ఆదేశాల ప్రకారం, పెళ్లి వంటి పెద్ద ఈవెంట్లు నిర్వహించే కుటుంబాలకు కేవలం రెండు గ్యాస్ సిలిండర్లు అందజేస్తారు. అతిథుల సంఖ్య ఎంత ఉన్నా, వంట ఏర్పాట్లు రెండు సిలిండర్లతోనే చేయాల్సి ఉంటుంది. అధికారుల ప్రకారం, ఆ నిర్ణయం వనరుల సమతుల్య వినియోగాన్ని నిర్ధరించేం దుకు తీసుకున్నారు. అధిక వినియోగాన్ని నియంరులు తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలా పాల్లో పాల్గొనే వారిపై లైసెన్సు రద్దు, జరిమా నాలు, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుక ుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలను కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగం చేస్తున్నట్లు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.రెండు సిలిండ ర్లతో వంట చేయడం కష్టం!అదే సమయంలో కొత్త నిర్ణయాలపై ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొంతమంది ప్రభుత్వ చర్యల ను సమర్థిస్తున్నారు. గ్యాస్ వృథాను తగ్గించ డంలో ఇవి ఉపయోగపడతాయని, నిజమైన అవసరమున్న వారికి లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే మరికొందరు ఆ నియమాలు ప్రాక్టికల్?గా వర్కౌట్ కావని అంటున్నారు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో వందల సంఖ్యలో అతిథులు హాజరవుతారని, అలాంటి సందర్భాల్లో కేవలం రెండు సిలిండర్లతో వంట చేయడం కష్టమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధన వల్ల కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొంటున్నారు. గ్యాస్ సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎంతవరకు ఫలితాన్నిస్తాయో చూడాలి.

# అసోం ప్రజలకు కాంగ్రెస్ '5 హామీలు'- ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టా- రూ.25లక్షల ఆరోగ్య బీమా!




**: అసోం:** ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆదివారం 5 హామీలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమం, అందరికీ ఆరోగ్య సంరక్షణ, భూ హక్కులు, జుబీన్ గార్గ్ మృతి కేసులో న్యాయం అందిస్తా మని హామీ ఇచ్చింది. అసోంలోని నౌబోయి చాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ 5 హామీలను ప్రకటించారు."కాంగ్రెస్ అధికారంలోని వస్తే మహిళలకు నెలవారీ నగదు బదిలీ చేస్తాం. అంతేకాదు, వ్యాపారం ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి సిద్ధంగా ఉన్న మహిళలకు అదనంగా రూ. 50వేలు సాయం అందిస్తాం. అన్ని కుటుం బాలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తాం. 10 లక్షల మంది ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టాలు ఇస్తాం. రాష్ట్రంలోని సీనియర్? సిటిజ న్లకు నెలకు రూ.1250 చొప్పున ఇస్తాం. జుబీన్ గార్గ్ మృతి కేసులో 100 రోజుల్లో న్యాయం చేస్తాం."- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు'మా పార్టీ మహిళలకు భేషరతుగా నగదు బదిలీ, వ్యాపారానికి ఆర్థిక సాయం చేస్తుంది. బీజేపీ సర్కార్?లాగా మహిళలు మా పార్టీలో సభ్యులుగా ఉండాలని మేము అడగము' అని ఖర్గే అన్నారు.బీజేపీ విచ్చలవిడి అవినీతిఅసో ంలోని బీజేపీ పాల్పడుతోందని ఖర్గే విమర్శించారు. ప్రజలను దోచుకొని, దిల్లీలోని తమ నాయకుల, వారి కుటుంబాల ఖజానాను నింపడానికి అసోం బీజేపీ తన డబుల్ ఇంజిన్‌ను ఉపయోగిస్తోం దని దుయ్యబట్టారు .'అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ఒక 'నకిలీ ముఖ్యమంత్రి'. ఎందుకం టే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, గిరిజన నాయకుడు సర్బానంద సోనోవాల్‌తో కలిసి పోటీ చేసింది. కానీ ఎన్నికల తర్వాత హిమంత బిశ్వ శర్మ ఆ గిరిజన నేతను తొలగించి అసోం ముఖ్యమంత్రి పీఠాన్ని చేజిక్కించుకున్నారు. శర్మ ప్రభుత్వం ప్రజలను భయపెడుతూ, భయానక వాతావర ణాన్ని సృష్టిస్తోంది. రాష్ట్ర ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తోంది' అని ఖర్గే ఆరోపించారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరపడే ఛాన్స్



**ఇరాన్:** అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జా తీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటిం చింది. అయితే చర్చల ప్రక్రియ ప్రారంభం కావాలంటే అమెరికా తమ ఐదు షరతులను తప్పనిసరిగా అంగీకరించాలని ఇరాన్ స్పష్టం చేసింది. ఇరాన్ విధించిన షరతుల్లో ప్రధాన ంగా తమ భూభాగంపై, ముఖ్యంగా ఇంధన వనరులపై అమెరికా, దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది.ఇరాన్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని విధించిన వాణిజ్య, చమురు ఆంక్షలన్నింటినీ పూర్తిగా ఎత్తివేయాలని కోరింది. అలాగే పశ్చిమాసియా ప్రాంతం నుంచి ముఖ్యంగా తమ సరిహద్దుల నుంచి అమెరికా సైనిక బలగాలను ఉపసంహరి ంచుకోవాలని పేర్కొంది. వీటితోపాటు యుద్ధం వల్ల దెబ్బతిన్న తమ చమురు బావులు, ఇతర మౌలిక సదుపాయాలకు అమెరికా నష్టపరి హారం చెల్లించాలని, తమ దేశ సార్వభౌ మాధి కారాన్ని గౌరవిస్తూ అంతర్గత విషయాల్లో జోక్య ం చేసుకోకూడదని ఇరాన్ తేల్చిచెప్పింది. ఖతార్, ఒమన్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించే అవకాశం ఉం దని తెలుస్తోంది. ఇరాన్ విధించిన ఈ షరతు లపై ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# ఇరాన్‌తో యుద్ధం తీవ్రం



**ఇరాన్:** ఇరాన్ (తో యుద్ధ వాతావరణం తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా కీలక చర్యలు చేపట్టింది. పశ్చిమాసి యాలో తన సైనిక శక్తిని గణనీయంగా పెంచుతూ 3,500 మంది మెరైన్‌లు నావికులతో కూడిన ఓ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను మోహరించింది. ఈ బలగాలు మార్చి 27న మధ్యప్రాచ్యానికి చేరాయని, అమెరికా సెంట్రల్ కమాండ్ ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. యూఎస్ఎస్ ట్రిపోలీ యుద్ధనౌకపై ఈ బలగాలు వచ్చాయని వెల్లడించింది. ఈ బృందంలో దాదాపు 3,500 మంది సైనికులతోపాటు, రవాణా, ఫైటర్ విమానాలు, దాడులకు అవసరమైన ఇతర యుద్ధ సామాగ్రి కూడా ఉన్నాయి. సముద్రం నుంచి నేలపై నుంచి ఏకకాలంలో దాడులు చేయగల సామర్థ్యం ఈ బలగాలకు ఉంది. వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తీరప్రాంత లక్ష్యాలపై దాడులు చేయడం వంటి వేగవంతమైన ఆపరేషన్ల కోసం ఈ తరహా యూనిట్లను ఉపయోగిస్తారు.

# తమిళనాడు ఎన్నికలు: రెండు చోట్ల దళపతి విజయ్ పోటీ- టీవీకే అభ్యర్థుల జాబితా విడుదల



టీవీకే పార్టీ అధినేత విజయ్ రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తూ, తాను రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. చెన్నైలోని పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల నుంచి విజయ్ బరిలోకి దిగనున్నారు. చెన్నైలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అభ్యర్థుల పేర్లను ప్రకటించిన విజయ్, ఈ ఎన్నికలు తమ పార్టీకి ఎంతో కీలకమని చెప్పారు.ప్రజల కోసం నిజాయితీగా పని చేసే నాయకులనే అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. తమ పార్టీ గుర్తు విజిల్‌కు ఓటు వేయాలని ప్రజలను కోరుతూ, ఇది ఒక కొత్త మార్పు కోసం జరిగే ఎన్నిక అని పేర్కొన్నారు. పార్టీ కీలక నేతలకు కూడా ప్రధాన స్థానాలు కేటాయించారు. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ టి.నగర్ నుంచి పోటీ చేయనుండగా, ఆధవ్ అర్జున విల్లివాక్కం నుంచి బరిలోకి దిగనున్నారు. మాజీ మంత్రి కే.ఏ. సెంగొట్టి యాన్ గోబిచెట్టిపాళ్యం నుంచి పోటీ చేయను న్నారు. పార్టీ అంతర్గత బృందానికి చెందిన మరికొందరు నేతలకు కూడా ముఖ్య నియోజకవర్గాలు అప్పగించారు.ఈ సందర్భం గా అధికార డీఎంకే కూటమిపై విజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ కూటమి సహజమైనది కాదని, కేవలం ప్రయోజనాల కోసం ఏర్పడిన ప్యాచ్ అప్ అలయన్స్ అని వ్యాఖ్యానించారు. ఈసారి ఎన్నికల పోరు తమ ప్రజల కూటమి టీవీకే, స్టాలిన్ నేతృత్వంలోని కూటమి మధ్యనే జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చే హామీల విషయానికి వస్తే, యువతకు ప్రాధాన్యం ఇస్తూ పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. ఇంటర్మీడియట్ నుంచి పీహెచ్‌డీ వరకు చదువుకునే విద్యార్థు లకు ఎటువంటి పూచీకత్తు లేకుండా రూ.20 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.అలాగే డిప్లొమా పూర్తి చేసిన వారికి నెలకు రూ.2,000, గ్రాడ్యుయేట్లకు రూ.4,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని విజయ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కఠిన చట్టాలు అమలు చేసి, శాంతి ఇనిగో ఇరుడయరా జ్‌తో విజయ్ పోటీ నియోజకవర్గాల్లో పోటీ ఆసక్తికరంగా మారింది. అలాగే కొలత్తూర్‌లో టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు నేరుగా ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఎదురు నిలవనున్నారు. చెపాక్‌లో ఉదయనిధి స్టాలిన్‌కు వ్యతిరేకంగా కూడా టీవీకే అభ్యర్థి పోటీ చేయనున్నారు. ఈ ఎన్నికల ద్వారా రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్న విజయ్, ప్రజల కు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# మేకప్" వేసుకుని పడుకుంటే ఏం జరుగుతుందో తెలుసా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!



: ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే, ఈ విషయంలో కొందరు కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అవుతుంటారు. మరి, ఇవి మంచివో,కావో ఇప్పుడు తెలుసుకుందాం!మేకప్?పై మేకప్ వద్దు : ఆఫీస్ పూర్తవగానే నేరుగా ఫంక్షన్?కు వెళ్లాల్సి వచ్చినప్పుడు, చాలామంది ఉదయం వేసుకున్న మేకప్?పైనే తిరిగి టచప్ చేస్తుంటారు. కానీ, అలా చేయవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదని సూచిస్తున్నారు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుందట. చర్మం బాగా ఎండిపోయినట్లు, నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు.సన్?స్క్రీన్ తప్పనిసరి : చాలామంది మేకప్ వేసుకున్నాం కదా, ఇంక సన్?స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ, అది మంచిది కాదంటున్నారు నిపుణులు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, సూర్యుడి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ ఒక్కటేనట. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుందట. వాతావరణం లేదా సీజన్ ఏదైనా, ప్రతిరోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం తప్పనిసరి అని ఝుఎ-శీఎశ్రీఱఅఱఎ పేర్కొంది.సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' – మీరు ఎలా ఉపయోగిస్తున్నారు బ్రష్?లు క్లీన్ చేస్తున్నారా? : మనం రోజూ ఉపయోగించే మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం చేయాలంటున్నారు నిపుణులు. ఎందుకం టే, క్లీన్ చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతు ందట. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని చెబుతు న్నారు. అందుకే, మేకప్?కి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం తప్పనిసరి.డ్రయర్‌తో తల ఆరబె డుతున్నారా? : ఉదయాన్నే లేచి, తలస్నానం చేసేసరికే ఆఫీస్‌కు టైం అవుతుంది. ఇక తల ఆరబెట్టు కునే టైం ఉండదు. అందుకే చాలామంది హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు. కానీ, దానివల్ల జుట్టు ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణు లు. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్?నర్స్, కర్లర్స్ ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయట. దీంతో జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరైపో తాయి. కాసేపటికే జుట్టు నిర్జీవంగా గరుకుగ తయారవుతుంది. కాబట్టి, హెడ్‌బాత్? చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మేలు. అలాగే, తడిగా ఉన్న జుఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టి నట్లవుతుందని నిపుణులు చెబుతు న్నారు. ఈ క్రమంలో ముందు మీ ముఖానికి ఉన్న మేకప్?ను పూర్తిగా తొలగించుకోవాలట. లేదంటే, మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట.గడువు తేదీ గమనిస్తున్నారా? : మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలాగే ఉన్నా వాటిని వినియోగిస్తునే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీని కూడా ఎప్పటికప్పుడు గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ గడువు తేది దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌పైరీ తేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిదట.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మొటిమలు, చుండ్రు సమస్యలకు "కలబంద మెడిసిన్"



కుదుళ్లకు తేమను అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదంటున్నారు నిపుణులు. అందుకే, దీన్ని వివిధ రకాల హెయిర్ ప్రొడక్ట్స్, సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారని చెబుతున్నారు. ఈ క్రమంలో కలబందను చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉండటం కోసం ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం !చర్మం, జుట్టు సమస్యలకు కలబంద ఒక వరం లాంటిది. ఇందులో ఎ,సి, ఈ విటమిన్లతోపాటు శరీరంలోని వివిధ ఎంజైమ్?ల పనితీరుకు అవసరమైన ఖనిజాలు కలబందలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయంటున్నారు. ఈ క్రమంలో వారానికి ఒకసారి కలబందను ఉపయోగించడం వల్ల కాంతివంతమైన చర్మంతోపాటు ఒత్తైన జుట్టు లభిస్తుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన, మెరిసే జుట్టును పొందవచ్చుట.నికి ఒకసారి కలబందను ఉపయోగించడం వల్ల కాంతివంతమైన చర్మంతోపాటు ఒ ఇది జుట్టుకు తేమను అందించడంతో పాటు చిక్కుబడకుండా చేస్తుందని సూచిస్తున్నారు.మండే ఎండల్లో చర్మ సంరక్షణ – ఈ జాగ్రత్తలు అవసరమంటున్న నిపుణులు!ఎలా ఉపయోగించాలి : కలబంద ఆకును తీసుకుని, దానిపై ఉన్న పచ్చటి పొరను తొలిగించాలంటున్నారు నిపుణులు. లోపల ఉండే గుజ్జును ముఖానికి మృదువుగా పట్టించి, 30 నిమిషాలపాటు అలాగే ఉంచుకోవాలంటున్నారు. ఆపై చల్లటి నీటితో శు భ్రం చేసుకోవాలట. ఇది మొటిమల మచ్చలను తగ్గించడమే కాకుండా, చర్మాన్ని కాంతివంతంగా, ముడుతలను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. ఎండ వల్ల దెబ్బతిన్న చర్మాన్ని శాంతపరచడానికి కూడా కలబంద జెల్ బాగా సహాయపడుతుందనిహెయిర్? మాస్క్?గా : పోషకగుణాలున్న కలబంద జెల్?ను ఆముదం లేదా కొబ్బరి నూనెతో కలిపి హెయిర్? మాస్క్?ల ఉపయోగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని జుట్టుకు సమానంగా పట్టించి, సుమారు 45 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలంటున్నారు. ఇలా క్రమం తప్పకుండా చేస్తే.. జుట్టుకు మంచి మెరుపును ఇవ్వడమే కాకుండా లోతుగా కండిషనింగ్ చేస్తుందని తెలియజేస్తున్నారు. అంతేకాదు, జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు. అలోవెరా జుట్టు రాలడం, చుండ్రు, చికాకు లాంటి సమస్యలను తగ్గించి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుందని

# ప్రాణాయామంతో "ఒత్తిడి' తగ్గుతుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!



ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగా ఓ భాగమైపోయింది. దీనివల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో ప్రయోజనాలను పొందచ్చు. అయితే, యోగా అంటే ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలామంది. దాంట్లో ప్రాణాయామం కూడా ఉంటుంది. యోగాసనాలు శరీరాన్ని ఫిట్?గా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడితే ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు తోడ్పడుతుంది. మానవ శరీరంలో ఉండే ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాలను అనుసంధానం చేసేందుకు ప్రాణాయామం ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పంచ ప్రాణాలు జీవక్రియ, జీర్ణక్రియ, రక్త సరఫరా, నరాల వ్యవస్థ, విసర్జనలు చక్కగా పని చేసేందుకు దోహదపడతాయని అంటున్నారు. ఈ క్రమంలో ప్రాణాయామం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!గుండె లయ : ప్రాణాయామం హృదయనాళ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. లోతైన శ్వాస అనేది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరాన్ని ప్రశాంత పరుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాణాయామం క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సహాయపడుతుందని చీధ్యయనం పేర్కొంది.నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ! – 'నైట్ టెర్రర్' వేధిస్తోందా? ఊపిరితిత్తులను ఆక్సిజన్‌తో నింపడానికి : ప్రాణాయామం ప్రధానంగా శ్వాస తీసుకునే పద్ధతిని క్రమబద్ధీకరిస్తుంది. ఇది అతిగా శ్వాస తీసుకోవడాన్ని తగ్గించి, శరీరంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అంతేకాదు, శ్వాసనాళాల సంకోచాన్ని అరికట్టి ఆయాసం రాకుండా చేస్తుందంటున్నారు నిపుణులు. ఇది శ్వాసకండరాల బలాన్ని పెంచి, ఊపిరితిత్తులలోని ఐదు విభాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుందని చెబుతున్నాం. వేగస్ నరాల ఉత్తేజితం: వేగస్ నరం జీర్ణక్రియ, గుండె వేగం, శ్వాస నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస (కడుపు భాగం కదిలేలా, నెమ్మదిగా, లోతుగా పీల్చే శ్వాస) ఈ నరాన్ని ఉత్తేజితం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, శ్వాసకోశ వ్యవస్థను పెంచుతుంది, ఉబ్బసం వంటి రోగలక్షణ పరిస్థితులలో సహాయపడుతుందని ర్నల్ ప్రచురించింది.శరీర, మనస్సు ఒత్తిడి నివారణ: రక్తం, ఊపిరితిత్తుల్లో, ఇతర అవయవాల్లో ఆక్సిజన్ సరఫరా వేగంగా జరిగి వాటి పనితీరు మెరగుపడుతుందంటున్నారు నిపుణులు. శరీరంలో సానుకూల, ప్రతికూల ఒత్తిడిపై ఫలితాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరిచి, మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయట. ప్రాణాయామం ఆందోళన నుంచి ఉపశమనం కలిగించి ప్రశాంత స్థితికి చేరుస్తుంది.ప్రశాంతమైన నిద్ర : ఉదయాన్నే ప్రాణాయామం చేయడం వల్ల రోజంతా క్రమబద్ధమైన లయ ఏర్పడుతుంది. అనులోమ, విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ నిమెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ దకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. భ్రమరి ప్రాణాయామం వల్ల ఏకాగ్రత, నిద్ర నాణ్యత, పారాసింపథెటిక్, శ్వాసకోశ పనితీరు మెరుగుపడుతుందనిప్రచురించింది.గ్లూకోజ్ నియంత్రణ : తక్కువ ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది కండరాలు, కాలేయంలో గ్లైకోజెన్ నిల్వను మెరుగుపరుస్తుంది. ప్రాణాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణుల.రోగనిరోధక శక్తి : లోతైన శ్వాస ద్వారా అందే ఆక్సిజన్ వ్యాధికారక క్రిములతో పోరాడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త ప్రసరణ మెరుగుపడటం వల్ల తెల్ల రక్త కణాలు శరీరమంతా వేగంగా సరఫరా చేయబడి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు.స్పష్టత, ఉత్పాదకత : మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడ ాయంటున్నారు నిపుణులు. ఇది రోజంతా మానసిక స్థిరత్వం, ఉత్సాహంగా ఉంచుతుంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యం - "జెన్ జెడ్" కొత్త బాటలు ఇవే!



జెన్ జెడ్‌లు, ఈ పేరు వినగానే గుర్తుకువచ్చేది వారి వింతైన విధానాలే. నచ్చినవి చేస్తూ, స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్య తనిస్తారు. అలాంటి కోవలోకి మరో విప్లవాన్ని తీసుకువచ్చారు. దాన్ని రీసెట్ జనరేషన్ ట్రెండ్?గా పిలుస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ంఆర్ = మైక్రో రిటైర్?మెంట్ : టేక్ బ్రేక్ బిఫోర్ యు బ్రేక్ అనే సూత్రంతో నేటి యువత మైక్రో రిటైర్‌మెంట్‌ను తెరమీదకు తెస్తోంది.కెరీర్?లో విరామం అనేది అలసిపోయిన వారికోసం మాత్రమే కాదనీ, లైఫ్?ని డిజైన్ చేసుకునే ప్రణాళికలోనే భాగమని జెన్?జీలు చెబుతున్నారు.ఐదేళ్ల పాటు పనిచేసి 6 నుంచి 12 నెలలు విశ్రాంతి తీసుకుని కొత్త ఉత్సాహం, నైపుణ్యాలతో మళ్లీ పనిలో చేరడమే దీని ఉద్దేశం.ప్రస్తుతం సంపన్న భారతీయులు మొత్తం జీవితంలో రెండు, మూడు విరామాలు తీసుకునే ట్రెండ్ నడుస్తోంది.తొలిసారి తీసుకున్న స్వల్ప విరామం తర్వాత 87 % జీవన నాణ్యత మెరుగుపడి దని నివేదికలు చెబుతున్నాయి.దీనివల్ల మానసిక, శారీరక ఉల్లాసం పెరగడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు.లెస్ = లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్ : కంటికి నచ్చినవన్నీ కొనే 'హాల్ కల్చర్'?కు తెరదించుతూ 'లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్' అనే కొత్త ట్రెండ్ను తీసుకువస్తున్నారు. డి-ఇంఫ్లుయెన్సింంగా చెప్పుకొంటున్న ఈ పోకడను సామాజిక మాధ్యమాల్లో కూడా మద్దతు లభిస్తోంది. కుప్పలు, కుప్పలుగా వస్తువులను కొనకుండా 'ఇది నాకు నిజంగా అవసరమా?' అని ఆలోచించడమే డీ-ఇన్‌ఫ్లూయెన్సింగ్.

ఇందులో భాగంగా ఏది తీసుకున్నా 'నాకు ఇది అవసరమా కాదా' అని ఆలోచించి ఖర్చు చేయడమే వీరి సక్సెస్ మంత్రగా చెప్పకొంటున్నారు.ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట – నిపుణుల సూచనలు ఇవే!జెన్ = జీరో ఎక్సెస్ నాయిస్, ప్రశాంతతే పరమావధి : టార్గెట్?లు, మీటింగ్?లు, డెడ్? లైన్లు ఇలా ఎన్నో కారణాలతో నేటి ఉద్యోగుల్లో ప్రశాంతత కొరవడుతుండటంతో జీరో ఎక్సెస్ నాయిస్ (జెన్) ఫార్ములాను పాటిస్తున్నారు.

మనశ్శాంతినే స్టేటస్ గుర్తుగా మార్చుకోవడం దీని ముఖ్య ఉద్దేశం.దీనికోసం వీలు చేసుకొని మరీ ప్రకృతి ఒడిలో సేద తీరుతూ ప్రశాంతమైన ఉదయాలను ఆస్వాదించడానికి మొగ్గు చూపుతున్నారు.భారత్?లో 'వెల్‌నెస్ టూరిజం' 12 % పెరగడమే ఇందుకు నిదర్శనం.టైడ్ = టైం డిపెండెంట్, డిజిటల్ ఈక్విటీ సమయంపై స్వేచ్ఛ : 9 నుంచి 5 గంటల పని వేళలకు విముఖత ప్రకటిస్తూ టైమ్ డిపెండెంట్, డిజిటల్ ఈక్విట= ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ=ికి (టీఐడీఈ) స్వాగతం పలుకుతున్నారు.దీ నిఎవారి పరిభాషలో టైడ్ అని పిలుస్తున్నారు. సామగ్రిలో కాదు స్వేచ్ఛలో పెట్టుబడి పెట్టాలి అనేది వీరి నియమంగా మారుతుంది.దీని ద్వారా రియల్ ఎస్టేట్ వంటి స్థిరాస్తుల్లో కాకుండా క్షణాల్లో డబ్బుగా మలచగలిగే స్టాక్స్, సిప్?లో పెట్టుబడులు పెట్టడం ట్రెండ్?గా మారింది.ల కోసం కాకుండా ఇష్టంగా చేయాలనిపించే పని ప్రదేశాన్ని ఎంచుకోవడమే ఇందులోని ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పని ప్రదేశాల్లో ఫ్రీలాన్సింగ్ సేవలు 46.6 శాతం పెరగడం ఈ పోకడను సమర్థిస్తోంది.

ఎనర్జీ = ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ= ఇంటెన్షనల్ పేరెంటింగ్ : తక్కువ మంది పిల్లలు, అదీ ఆలస్యంగా, అంటూ ఇంటెన్షనల్ పేరెంటింగ్ అనే ధోరణి జెన్? జెడ్?లో పెరుగుతోంది.

ఆర్థికంగా, మానసికంగా సిద్ధపడిన తర్వాతే అదీ ముప్పై, నలభై ఏళ్లకైనా సరే అప్పుడే పిల్లల్నికంటున్నారు.ఎక్కువ మంది సంతానం కంటే ఒక్కరిని కని అన్ని సౌకర్యాలు అందిం చడం మంచిదని వీరు భావిస్తున్నారు.మన దేశంలో నలభై ఏళ్ల తర్వాతే తొలి బిడ్డకు జన్మనిచ్చే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం.ఆర్థిక ప్రణాళిక ఉంటేనే :ఈ రీసెట్ పద్ధతి వినడానికి బాగున్నా, దీని వెనుక ఆర్థిక ప్రణాళిక పక్కాగా ఉండాల్సిందే.అందుకే యువత ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్, రిటైర్ ఎర్లీ సూత్రాన్ని అమలు చేస్తోంది.తక్కువ వయసులోనే అవసరమైన పొదుపు చేస్తున్నారు. తద్వారా ఉద్యోగం వదిలేసినా, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడుతున్నారు.కంపెనీలు కూడా ఈ మార్పును గమనించి, తమ ఉద్యోగులకు తగిన విరామాలు ఇచ్చేలా పాలసీలను మారుస్తున్నాయి.40 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగం కంటే, చిన్నచిన్న విరామాలు మనిషిని మరింత సమర్థంగా మారుస్తాయని నేటి తరం నమ్ముతుంది.

సోమవారం, మార్చి 30, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి

**- బిజెపి రాష్ట్ర నేతలు రంజిత్ మోహన్, పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ**








**కరీంనగర్, మార్చి 29,** :బిజెపి సిద్ధాంతాన్ని, భావ జాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ పిలుపు నిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్ , కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్స్ , జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన బిజెపి సిద్ధాంతం తోనే నేడు పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూతు స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై , ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ 132 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్న బోయిన ఓదెలు , గుజ్జ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్య క్షుడు కుంట తిరుపతి లతో పాటు బిజెపి కార్పోరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 7వ జిల్లా మహాసభ

**-కళాకారులు ఆట పాటలతో ప్రజల్ని చైతన్య పరచాలి**
**-అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి.**







**యాదాద్రి భువనగిరి, మార్చి, 29** దేశంలో అభివృద్ధిని గాలికొదిలిన మోడీ పాలనకు వ్యతిరేకంగా అరుణోద య కళాకారులు తమ ఆట పాటలు,వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి అన్నారు.యాదాద్రి భువనగిరిజిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరుపట్టణంలోని ఫ్రెండ్స్ క్ల బ్ లో ఆదివారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా 7వ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ అరుణోదయ సంస్థ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం తన ఆట పాటలతో,కళా రూపాలతో ముందుకు సాగుతుందని, సుబ్బారావు, పాణిగ్రాహి,కానూరి వెంకటేశ్వరరావు(తాత), అరుణోదయ రామారావు, వై. వెంకన్న, పల్సా భిక్షం లాంటి అనేక మంది కళాకారులు విప్లవ సాంస్కృతికోద్యమ నిర్మాణం కోసం కళకే అంకితమై పోరాడి అమరులయ్యారని తమ జీవితాన్ని పాటకే అంకితం చేశారని, సినిమా వాళ్ళు, బూర్జువా పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వేటికీ లొంగకుండా ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు, సమాజంలో ఉన్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పాటలు రాసి, ఒగ్గు కథలు, బుర్ర కథలు రాస్తూ,వీధి నాటకాలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచారని, సారా ఉద్యమాలు, మహిళా పోరాటాలు, విద్యార్థి ఉద్యమాలు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించిం దని ఇలా ప్రతి పోరాటంలో అప్పటికప్పుడు పాటలు, కళా రూపాలతో ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ఇవాళ కళాకారులు, గాయకులు అంటే ఎవరు డబ్బులిస్తే వాళ్ల కోసం పాడేవారు,ఆడేవారుగా మారిపోయారని అన్నారు. కళ కాసుల కోసం కాదని ప్రజల కోసమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజలకు విడమరిచి చెప్పిందని అన్నారు.ఈ దేశంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న మోడీ బీజేపీ ప్రభుత్వం తమ అబద్ధపు, విద్వేష పూరిత ప్రసంగాలను రాజకీయ సభల నుండి, సోషల్ మీడియా నుండి ఇవాళ సినిమా రంగానికి పాకిందని, ఇవాళ విడుదలయ్యే సినిమాలు ఆర్.ఎస్.ఎస్. వాళ్ళు ఏం చెప్తే అది తీస్తూ, చరిత్రను పక్క దారి పట్టిస్తున్నారని, దేశ అభివృద్ధి వెనక్కి వెళుతున్నా, డాలర్ తో రూపాయి ధర రోజురోజుకూ దిగజారిపోతున్నా, నిరుద్యోగం, పేదరికం పెరుగుతుంటే వీటన్నిటి నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడానికి హిందూ ముస్లింలను విభజిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా అరుణోదయ కళాకారులు ఆట పాటలతో ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మహాసభకు హాజరైన సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ మాట్లాడుతూ కళాకారులంటే కేవలం జనాల్ని వినోదపరిచే వాళ్ళే కాదని దోపిడీ,పీడనకి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలను పాల్గొనేలా అరుణోదయ సాంస్కృతికంగా చైతన్యం చేసిందని అన్నారు.అరుణోదయ ఒక లక్ష్యం కోసం పనిచేస్తుందని దేశంలో జనాభాలో ఉన్న మెజారిటీ ప్రజల అశాంతికి,అసమానతలకు కారణమవుతున్న ప్రస్తుత దోపిడీ వ్యవస్థను కూల్చాలంటుందని, దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించే దిశగా పనిచేస్తుందని అన్నారు. అధికారంలో వున్న మోడీ ప్రభుత్వం తాను దేశాన్ని పాలిస్తున్న విషయం మర్చిపోయి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్టు చేస్తూ దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతుందని,మన దేశ అలీన విధానాన్ని వదిలి ఇవాళ ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో పరోక్షంగా అమెరికాకు మద్దతు ఇచ్చాడని, ఆయిల్ నిలువలను, వనరులు,సంపదలను దోపిడీ చేయడం కోసం ఇరాన్ మీద ఆధిపత్యాన్ని చలాయించడం కోసం సాగిస్తున్న యుద్ధాలకు మూడవ ప్రపంచ దేశమైన భారత్ ఖండించకపోవడం దుర్మార్గమని, ఏ దేశానికి కూడా మరో దేశం మీద పెత్తనం చేసే హక్కు లేదని, ఇప్పటికైనా ఇరాన్ కి మద్దతుగా మన దేశ వైకరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.అరుణోదయ కళాకారులుగా అమెరికా, ఇజ్రాయిల్ ల మూలంగా ప్రపంచ శాంతికి భంగం కలిగించే దుచ్చర్యలపై ప్రజల్ని చైతన్యం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,జిల్లా అరుణోదయ నాయకుడు ఇక్కిరి సహదేవ్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు శికిలం కుమారస్వామి, పి.డి.ఎస్.యూ జిల్లా మాజీ నాయకులు,రిటైర్డు టీచర్ పూల నాగయ్య, కల్లెపు అడివయ్య నాయకులు మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, ఆర్.ఉదయ్,బేజాడి కుమార్,పి.సుదర్శన్, మోతిలాల్, దార భాస్కర్, మేకల వెంకటేష్, కుమార్, మామిడాల భాను, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ పనులను వేగవంతం చేయాలి

**- సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం**



**కరీంనగర్, మార్చ్ 29,**
కరీంనగర్ జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన మానేరు రివర్ ఫ్రంట్ (ఎంఆర్ఎఫ్) ప్రాజెక్టు పనుల పురోగతిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆదివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ?ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ లో ఉన్న నిధులు, ప్రాజెక్టు పూర్తికి ఎదురవు తున్న అడ్డంకులపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జాప్యాన్ని నివారించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రాజెక్టు గ్రౌండ్ రిపోర్టులపై ఆరా తీశారు. భూసేకరణ ప్రక్రియ, అంచనా వ్యయం వంటి అంశాలపై స్పష్టమైన నివేదికలు ఇవ్వాలని సూచించారు. నీటిపారుదల మరియు పర్యాటక శాఖలకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. త్వరలోనే మంత్రుల బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించి మానేరు రివర్ ఫ్రంట్ పనులను స్వయంగా పరిశీలించను న్నట్లు వెల్లడించారు.కరీంనగర్ నగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఈ ప్రాజెక్టు కీలకమని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ?ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ మరియు టూరిజం శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

**- డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహణ**
**- హాజరైన 12వేలకు పైగా మంది మహిళలు**



**రాజన్న సిరిసిల్ల, మార్చి 29, :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లా లోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామపంచా యతిల్లో "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు. బోధన పూర్తి కాగా, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు. వయోజన మహిళలు బోధన సద్విని యోగం చేసుకొని.. పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమం లో ఐకేపీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెలిమిల శివారులో రోడ్డు ప్రమాదం

**- ఒకరి పరిస్థితి విషమం**



**పెబ్బేరు, మార్చి 29,** పెబ్బేరు పట్టణం చెలిమిల గ్రామ శివారులోని ఆదివారం ఉదయం హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ ఐ యుగేంధర్ రెడ్డి వివరాల ప్రకారం, బత్తుల కృష్ణయ్య తన భార్య వరలక్ష్మితో కలిసి మోటార్ సైకిల్‌పై కల్వరాలలో జరుగుతున్న బంధువుల కార్యక్రమానికి వెళు న్నారు. ఈ క్రమంలో, వారి వెనుక నుండి అతివేగంగా వస్తున్న టీూ 06ఖీజ 1728 నంబర్ గల కారు, డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో కృష్ణయ్య ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో కృష్ణయ్య, వరలక్ష్మి ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో కృష్ణయ్య తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, వరలక్ష్మికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కృష్ణయ్య వదిన శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కారును నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రంగాపురం సమీపంలో తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం

**-- ఇద్దరికి గాయాలు**


**పెబ్బేరు, మార్చి 29:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారు కర్నూల్ మార్గంలో తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, టీూ07ఖ+1909 నంబర్‌కు చెందిన ఒక లారీ డ్రైవర్ రహదారి మధ్యలో వాహనాన్ని ఆపి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేశాడు. ఈ సమయంలో అదే దారిలో వస్తున్న ఒక డీసీఎం వాహనం ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. వెంటనే డీసీఎం వెనుక వస్తున్న మియాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కూడా డీసీఎంను వెనుక నుంచి ఢీకొట్టడంతో ప్రమాదం మరింత తీవ్రంగా మారింది. ఈ ఘటనలో డీసీఎం వాహనంలో ఉన్న శివ, శేఖర్ అనే వ్యక్తులు గాయపడ్డారు. వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డీసీఎం డ్రైవర్ మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రహదారి మధ్యలో నిర్లక్ష్యంగా లారీ నిలిపిన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం స్థానికంగా ఆందోళనకు గురి చేయగా, రహదారి భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ ని సన్మానించిన ప్రేమ సేవా సదనం సంస్థ సభ్యులు



**యాదాద్రి భువనగిరి, మార్చి, 29:** తెలంగాణ రాష్ట్రహైకోర్టు అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్,సీనియర్ న్యాయవాది,పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి,చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆదివారం ఆలేరు ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులో కలుసుకొనిఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, తన సేవా ని రతిని చాటుకుంటూ న్యాయాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్, ఆకవరం మోహన్ రావు, డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షిద్ పాషా, దూడం మధు, చెక్క పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి నడవండి.. రోజుకు 7000 అడుగులేయండి..



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్ కోసం రకరకాల కసరత్తులు వాడుకలోకి వచ్చాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావంతో 'శక్తి శిక్షణ' (Strength Training) మాత్రమే గొప్పదని, నడక అనేది కేవలం ఒక తేలికపాటి వ్యాయామం మాత్రమేనని చాలా మంది తక్కువ అంచనా వేస్తున్నారు. అయితే, ఈ భావనను ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జోసిలిన్ విట్‌స్టీన్ కొట్టిపారేశారు. ఎముకల సాంద్రతను కాపాడుకోవడంలోనూ, భవిష్యత్తులో తుంటి పగుళ్లు వంటి ప్రమాదాలను నివారించడంలోనూ నడకకు మించిన సురక్షిత వ్యాయామం లేదని ఆమె స్పష్టం చేశారు.నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్ కోసం రకరకాల కసరత్తులు వాడుకలోకి వచ్చాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రభావంతో 'శక్తి శిక్షణ' (Strength Training) మాత్రమే గొప్పదని, నడక అనేది కేవలం ఒక తేలికపాటి వ్యాయామం మాత్రమేనని చాలా మంది తక్కువ అంచనా వేస్తున్నారు. అయితే, ఈ భావనను ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జోసిలిన్ విట్‌స్టీన్ కొట్టిపారేశారు. ఎముకల సాంద్రతను కాపాడుకోవడంలోనూ, భవిష్యత్తులో తుంటి పగుళ్లు వంటి ప్రమాదాలను నివారించడంలోనూ నడకకు మించిన సురక్షిత వ్యాయామం లేదని ఆమె స్పష్టం చేశారు.7000 స్టెప్స్.. మరణాల ముప్పు దూరం! ఇటీవల వెలువడిన 'లాన్సెట్ మెటా-విశ్లేషణ'ను ఉటంకిస్తూ డాక్టర్ విట్‌స్టీన్ కొన్ని ఆసక్తికర గణాంకాలను పంచుకున్నారు. రోజుకు కేవలం 2000 అడుగులు వేసే వారితో పోలిస్తే, 7000 అడుగులు నడిచే వారిలో మరణాల రేటు, పడిపోయే ప్రమాదం చాలా తక్కువగా ఉంది. వారానికి కేవలం 4 గంటల పాటు నడవడం వల్ల తుంటి పగుళ్ల (Hip Fractures) ప్రమాదం 41% వరకు తగ్గుతుందని తేలింది. రోజుకు కనీసం ఒక మైలు నడిచినా కూడా ఎముకల ఆరోగ్యానికి అది కొండంత అండగా నిలుస్తుంది.నిపుణుల సలహా: కొంచెమైనా మేలే!ఒకేసారి 7000 అడుగులు నడవలేని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ విట్‌స్టీన్ సూచించారు. "ఏమీ చేయకుండా ఖాళీగా ఉండటం కంటే, తక్కువ అడుగులైనా నడవడం మంచిది. మీ నడకను రోజులో చిన్న చిన్న సెషన్లుగా విడగొట్టుకున్నా ఫలితం ఉంటుంది" అని ఆమె పేర్కొన్నారు. కేవలం నడకతోనే ఆగిపోకుండా, దీన్ని 8 అంగుళాల డ్రాప్ జంప్‌లు లేదా హీల్ డ్రాప్స్ వంటి ఇంపాక్ట్ వ్యాయామాలతో కలిపి చేస్తే ఎముకల సాంద్రత మరింత మెరుగుపడుతుందని ఆమె వివరించారు.గుండె ఆరోగ్యంతో పాటు ఎముకల పటుత్వానికి నడక ఒక అద్భుతమైన 'బరువు మోసే కార్డియో వ్యాయామం'. కాబట్టి, నేటి నుంచే మీ నడకను ప్రారంభించి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేయండి.

# అమరావతి నిర్మాణం చంద్రబాబు కోవర్టుల లబ్ధికే: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**– రాజకీయాల కోసం అమరావతిని పావుగా వాడుతున్న కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలు**





**అరకులోయ :** మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వైసీపీ నేతలతో కలిసి ఆదివారం అమరావతి నిర్మాణంపై పాత్రికేయ మిత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, నాడు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో పరిపాలన రాజధానిగా అమరావతి, ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం, న్యాయ రాజధానిగా కర్నూల్‌ను ప్రకటించారు" అని గుర్తు చేశారు. అయితే, అమరావతి నిర్మాణం చంద్రబాబు గారి కోవర్టుల లబ్ధి కోసమే అని, దాని పేరుతో తన అనుచరులు, బినామీలకు లాభం చేకూర్చడమే ప్రధాన ఉద్దేశమని ఆయన మండిపడ్డారు.
"మేం ఇప్పటికీ చెబుతున్నది ఒక్కటే -- అధికారంలో మీరే ఉన్నారు. మిమ్మల్ని అడ్డుకునే వారెవరూ లేరు, ఎలాంటి అడ్డంకులు లేవు. కానీ మీరు చెబుతున్న పనులు మాత్రం కనిపించడం లేదు. పని చేయకుండా, అప్పులు తీసుకుని, అవినీతి చేసుకుని, ప్రజల డబ్బు దోచుకుని, ప్రశ్నిస్తే దాన్ని మళ్లించడానికి బురదజల్లడం మీ పాలన యొక్క అసలు స్వరూపం" అని విమర్శించారు. డైవర్షన్‌లో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం పేరిట డ్రామా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నది చంద్రబాబు. పైగా 2028లోపు రాజధాని పూర్తి చేస్తామని చెబుతున్నారు. అయినా ఎవరైనా మార్చేస్తారు అనే ప్రచారం ఎందుకు చేస్తున్నారు. ఇది మీపై మీకే నమ్మకం లేదనే సంకేతం అని ప్రశ్నించారు. మీరు కట్టలేరని మీరే అంగీకరిస్తున్నట్టే కదా. అసెంబ్లీ తీర్మానాలు చేసి డ్రామాలు చేయడం ఎందుకు? కౌన్సిల్‌ను పక్కన పెట్టడం ఎందుకు? అవినీతి బయటపడుతుందనే భయమే కారణం కదా అని మండిపడ్డారు. రాజకీయాల కోసం అమరావతిని పావుగా సీఎం చంద్రబాబు నాయుడు వాడుతున్నారని రేగం మత్స్యలింగం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అరకు వ్యాలీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పల్టసింగి విజయ్ కుమార్, వైసిపి నాయకులు కమ్మిడి అశోక్, కమ్మిడి విజయదశమి, శెట్టి మోహన్, కొర్ర అర్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ



**గంభీరావుపేట / గంభీరావుపేట మండలం :** కొత్తపల్లి గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులను పదిమంది లబ్ధిదారులకు సుమారుగా 3 లక్షల 23 వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజం ఎల్కరాజు వంగ గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ బాలయ్య ఎండి ఏదిల్ ఎలుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**గంభీరావుపేట :** గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ ఉప సర్పంచ్ కోలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ అరుణిద్ రెడ్డి గారు, వార్డు సభ్యులు గొండ్లే తిరుపతి గారు , గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణకై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తుంది - కే.వీరారెడ్డి

**– ఘనంగా ఏఐటీయూసీ 10 వ నియోజక వర్గ మహాసభ**





**కందుకూరు పట్టణం :** కార్మికుల, కర్షకుల హక్కుల రక్షణకై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రా వీరారెడ్డి అన్నారు. పట్టణంలోని కోటారెడ్డి భవన్ లో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కె. మురళి అధ్యక్షతన ఏఐటీయూసీ నియోజకవర్గ 10 వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రా వీరారెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ బలోపేతానికి ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుందని, అందులో కొన్ని విజయం సాధించిందని దాని వలన కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. పని దినాలను 8 గంటలు చేసిన ఘనత ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని దానిని కాలరాస్తూ 12 గంటల పని దినాలుగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. దానిని తిప్పి కొట్టే విధంగా కార్మికులు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 12న ఒంగోలులో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి వై ఆనంద్ మోహన్, నాయకులు నత్త రామారావు, కాకుమాని రవణమ్మ, నీలి శెట్టి నరసయ్య, జమ్ములమడుగు రవి, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, గడ్డం నాగరాజు, పులి నాగేశ్వరరావు, కంకణాల చిన్న బ్రహ్మయ్య, బిట్రా శీను, కత్తి విజయ్, ఆలూరి రమేష్, శీలం వెంకటలక్ష్మి, కే రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లింగసముద్రంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**లింగసముద్రం మార్చి 29 :** లింగసముద్రం గ్రామపంచాయతీలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరిపారు కార్యక్రమంలో నాయకులు గా లంకే ప్రసాద్ అడపా రంగయ్య నరసయ్య నాగేశ్వరరావు బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు

# భుజం బిగుతుగా మారి కదలికలు నొప్పిగా ఉన్నాయా.. ఈ పరిస్థితిని ఏమంటారు, ఇది వస్తే ఏం చేయాలి



భుజం బిగుతుగా మారి చిన్న చిన్న కదలికలు కూడా నొప్పిగా అనిపిస్తే, అది ఫ్రోజెన్ షోల్డర్ అనే సమస్య కావచ్చు. ఈ సమస్య వల్ల చేతిని పైకి ఎత్తడం, వస్తువులు అందుకోవడం, దుస్తులు ధరించడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారుతాయి. ఇది క్రమంగా అభివృద్ధి చెందుతూ భుజం కదలికలను తీవ్రంగా పరిమితం చేస్తుంది. అధ్యయనాల ప్రకారం, మధుమేహం ఉన్నవారిలో ఈ సమస్య 10-36% వరకు కనిపించగా, సాధారణ ప్రజలతో పోలిస్తే వారికి 2 నుంచి 4 రెట్లు ఎక్కువ ప్రమాదం ఉంటుంది. ఫ్రోజెన్ షోల్డర్ అంటే ఏమిటంటే, భుజ సంధిని చుట్టుముట్టే కనెక్టివ్ టిష్యూ ఇన్‌ఫ్లమేషన్‌కు గురై, మందంగా మారి గట్టిపడటం. సాధారణంగా భుజ సంధి చుట్టూ ఉన్న క్యాప్సూల్ సాఫ్ట్‌గా ఉండి సులభంగా కదలికలు జరిగేలా చేస్తుంది. కానీ ఈ పరిస్థితిలో అది గట్టిపడి చేతిని కదిలించడం కష్టమవుతుంది. ఈ వ్యాధి నెమ్మదిగా ప్రారంభమై దశలవారీగా ముందుకు సాగుతుంది. మూడు దశల్లో సమస్య.. ఫ్రోజెన్ షోల్డర్ సాధారణంగా మూడు దశల్లో జరుగుతుంది. మొదటి దశను ఫ్రీజింగ్ స్టేజ్ అంటారు. ఇందులో నొప్పి క్రమంగా పెరుగుతూ భుజం కదలిక తగ్గుతుంది. ఈ దశ కొన్ని వారాలు లేదా నెలలు కొనసాగవచ్చు. రెండో దశను ఫ్రోజెన్ స్టేజ్ గా పిలుస్తారు. ఈ సమయంలో నొప్పి కొంత తగ్గినా, గట్టిదనం ఎక్కువై రోజువారీ పనులు చేయడం కష్టమవుతుంది. చివరి దశ థావింగ్ స్టేజ్. ఇందులో క్రమంగా భుజం కదలికలు మెరుగుపడతాయి. పూర్తిగా కోలుకోవడానికి నెలల సమయం పట్టవచ్చు. ఈ సమస్యకు కచ్చితమైన కారణం ఎప్పుడూ స్పష్టంగా తెలియకపోయినా, కొన్ని కారణాలు ప్రమాదాన్ని పెంచుతాయి. భుజానికి గాయం కావడం లేదా దీర్ఘకాలం కదలిక లేకపోవడం ప్రధాన కారణాల్లో ఒకటి. ఎక్కువకాలం భుజాన్ని కదలించకపోతే, సంధి క్యాప్సూల్ గట్టిపడుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారిలో కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. 40 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారిలో, ముఖ్యంగా మహిళల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఫిజియో థెరపీ అవసరం.. ఈ సమస్యలో ప్రధాన లక్షణం భుజం కఠినత, కదలికల పరిమితి. మొదట స్వల్పంగా ఉండే నొప్పి క్రమంగా తీవ్రమై నిద్రను కూడా భంగం కలిగించవచ్చు. చేతిని పైకి ఎత్తడం, వెనుకకు తీసుకెళ్లడం, పై భాగానికి చేరుకోవడం వంటి కదలికలు కష్టమవుతాయి. కొన్నిసార్లు చిన్న కదలికలు కూడా అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఫ్రోజెన్ షోల్డర్ చికిత్సలో నొప్పిని తగ్గించడం, కదలికలను తిరిగి సాధించడం ముఖ్య లక్ష్యాలు. ఫిజియోథెరపీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి అని చెప్పవచ్చు. సాఫ్ట్ స్ట్రెచింగ్, బలవర్ధక వ్యాయామాలు భుజం సడలింపునకు సహాయపడతాయి. వైద్యులు నొప్పి నివారణ మందులు లేదా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఔషధాలను సూచించవచ్చు. కొన్ని సందర్భాల్లో కార్టికోస్టెరాయిడ్ ఇంజెక్షన్లను ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడానికి ఉపయోగిస్తారు. వేడి లేదా చల్లటి ప్యాక్‌లు ఉపయోగించడం, భుజాన్ని క్రమంగా కదలించడం కూడా కోలుకోవడంలో సహాయపడుతుంది. ముందుగానే స్పందించాలి.. కొన్ని సాధారణ వ్యాయామాలు కూడా ఉపయోగపడతాయి. ఉదాహరణకు పెండులం ఎక్సర్‌సైజ్ లో ముందుకు వాలి చేతిని నెమ్మదిగా వృత్తాకారంలో కదిలించడం ద్వారా సంధి కదలిక మెరుగుపడుతుంది. అయితే ఈ వ్యాయామాలు నిపుణుల పర్యవేక్షణలో చేయడం మంచిది. ఫ్రోజెన్ షోల్డర్ నొప్పితో కూడిన సమస్య అయినప్పటికీ సరైన చికిత్స, క్రమమైన వ్యాయామంతో కోలుకుంటారు.

# వేసవిలో శరీరానికి ఎంతో మేలు చేసే మిల్లెట్లు.. కచ్చితంగా రోజూ తీసుకోవాల్సిందే..



ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలను తీసుకోవడం, శరీరాన్ని సిద్ధం చేయడం అవసరంగా మారింది. చాలా మంది తీసుకునే ఆహారం శరీర అంతర్గత ఉష్ణోగ్రతపై ప్రభావం చూపడంతోపాటు, రికార్డు స్థాయిలో పెరుగుతున్న వేడిని తట్టుకునే సామర్థ్యాన్ని కూడా నిర్ణయిస్తుంది. భారతీయ వేసవి కాలాలు శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అందువల్ల ముందస్తు జాగ్రత్తగా జొన్నలు, రాగులు వంటి మిల్లెట్లను ఆహారంలో చేర్చడం అవసరం. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందించడంతో పాటు, మాక్రో, మైక్రో పోషకాలతో శరీరాన్ని పోషిస్తాయి. అంతేకకుండా వేసవిలో మిల్లెట్ల వినియోగం పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ఇవి తక్కువ కాలంలో పెరిగే పంటలు కావడతోపాటు, తక్కువ నీటితో పెరుగుతాయి. పోషకాల సమృద్ధిగా ఉన్న ఈ ధాన్యాలు వేడిని తగ్గించడంలో సహాయపడటంతో పాటు, వేసవిలో సాధారణంగా కనిపించే అలసట సమస్యను కూడా తగ్గిస్తాయి. శరీరానికి చలువ చేస్తాయి. సాధారణంగా మిల్లెట్లు శీతాకాలంతో సంబంధం ఉన్నవిగా భావించినప్పటికీ, కొన్ని రకాల మిల్లెట్లు సహజంగా చల్లదనాన్ని కలిగించే లక్షణాలు కలిగి ఉంటాయి. సరైన మిల్లెట్లను ఎంచుకుంటే శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటం, వేసవి అలసటను తగ్గించడం సాధ్యమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మిల్లెట్లు అధిక ఫైబర్, తేమను అందిస్తాయి. ఇవి సులభంగా జీర్ణమవుతాయి. వేసవిలో వేడి కారణంగా జీర్ణక్రియ మందగించడం సాధారణం. ఈ నేపథ్యంలో మిల్లెట్లు తీసుకోవడం ప్రయోజనకరం. పరిశోధనలు కూడా మిల్లెట్ల వినియోగం ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నాయి. వేసవిలో తీసుకోదగిన ఉత్తమ మిల్లెట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాగులు, జొన్నలు, ఊదలు.. వేసవిలో తీసుకోవాల్సిన ఉత్తమ మిల్లెట్లలో రాగి ముఖ్యమైనది. గాఢ రంగులో ఉండటం వల్ల దీనిని హీటింగ్ ఫుడ్ గా భావిస్తారు. అయితే వాస్తవానికి ఇది శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉండటంతో వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది. రాగి అంబలి, రాగి మాల్ట్ రూపంలో తీసుకోవడం మంచిది. అలాగే రాగితో ఇడ్లీ, దోశలు తయారు చేసుకోవచ్చు. జొన్నలు కూడా వేసవికి అనుకూలమైన ధాన్యం. ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచవు. పొటాషియం, ఫాస్పరస్ అధికంగా ఉండటం వల్ల చెమట ద్వారా కోల్పోయే ఎలక్ట్రోలైట్‌లను భర్తీ చేస్తాయి. జొన్న రోటీలు లేదా భాక్రీల రూపంలో తీసుకుంటే మంచిది. పెరుగు లేదా కీరదోస రైతాతో కలిపి తీసుకుంటే మరింత చల్లదనాన్ని ఇస్తుంది. ఊదలు (బార్న్‌యార్డ్ మిల్లెట్) తక్కువ కేలరీలతో ఉండే ధాన్యం. ఇవి సులభంగా జీర్ణమవుతాయి. నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. వేసవిలో తేలికపాటి ఖిచ్డీ లేదా కూరగాయల పులావ్ రూపంలో తీసుకోవచ్చు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలని ఒక్కసారిగా పెంచకుండా నియంత్రిస్తాయి. కోడో మిల్లెట్ కూడా వేసవికి అనువైన ఆహారం. ఇందులో విటమిన్ బి సమూహం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి.

## ఉద్యమకారుల దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ కర్ణాకర్ రెడ్డి

-ఉద్యమకారుల పట్ల హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి

: హైకోర్టు అడ్వకేట్ కర్ణాకర్ రెడ్డి



**హన్మకొండ : మార్చి 29, :** హన్మకొండ జిల్లా, బాలసముద్రం జయశంకర్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనను స్వాగతిస్తూ చట్టబద్ధత కమిటీకై మహాదీక్ష కార్యక్రమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారులు నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ కర్ణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించుటకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాజకీయాలకు అధికంగా చట్టబద్ధత కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, ఉద్యమకారుల పట్ల హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మద్నూర్: శ్రీ లక్ష్మీ నారాయణ గోశాలలో ఎరువు వేలంపాట



**మద్నూర్: మార్చ్ 29, :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ గోశాలలో ఆదివారం రోజున గోపేడ ఎరువు వేలం పాట నిర్వహించారు. బండివార్ శ్యామ్ రూ.35,100 లకు, వెంకట్ బండివార్ రూ. 27,500లకు వేలం పాటలో అధిక ధరకు ఎరువు దక్కించుకున్నట్టు గోశాల అధ్యక్షుడు సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చాట్ల హన్మండ్లు స్వామి, బొగ్గుల్ సంజయ్, హన్మండ్లు, సక్కర్ల నరేశ్, రమేష్, విఠల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు లో దివంగత ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మార్చి 29,** తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సాలూరు టౌన్ పసుపుమయం గా మారింది. వేలాదిమంది జనాలతో బాణాసంచల మోతలతో, కోలాటం, తప్పెటగుళ్ళు, థింసా, నృత్య ప్రదర్శనతో సందడి వాతావరణం లో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు వారి అభిమాన కథానాయకుడు దివంగత నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ లైట్లు ఏర్పాటు చేస్తే ఇంకా చూడముచ్చటగా ఉంటుంది అలాగే చుట్టూ మొక్కలు ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల వాహనాల నుండి వచ్చే కాలుష్య నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు కోరుతున్నారు.

## గుర్తుతెలియని మృతదేహం

- వివరాలు తెలిస్తే సమాచారం అందించండి
- ఈస్గాం ఎస్సై చంద్రశేఖర్



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మార్చి 29**

:కొమరంబీమ్ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలపరిధిలోని ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోగల మోసం గ్రామ శివారులో బండల ఒర్రె వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఈస్గాం ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. సుమారు రెండు రోజుల క్రితం మరణించి ఉండవచ్చని,మృతుడు సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా కనిపిస్తున్నాడన్నారు. అతను ఎరుపు రంగు టీషర్ట్, ఆష్ కలర్ షార్ట్ ధరించి, మెడలో నలుపు రంగు దారం, కుడి చేతికి కడియం, అలాగే ఎరుపు మరియు పసుపు రంగుల దారాలు ధరించి ఉన్నట్లు గుర్తించారు.ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా కోరుతున్నారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:ఎస్ఐ, ఈస్గామ్: 8712670538సీఐ, కాగజ్‌నగర్ రూరల్: 8712670508

డీఎస్పీ, కాగజ్‌నగర్: 8712670504ఈ విషయంపై సమాచారం అందించిన వారికి గోప్యత కాపాడబడుతుందని పోలీసులుఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నారై నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో గుర్రంపోడులో చలివేంద్రం ఏర్పాటు

**గుర్రంపోడు:మార్చి 29, :** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎన్నారై నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ గుర్రంపోడు మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, స్థానిక సర్పంచ్ జాల యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ.. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించిన ఎన్నారై నాగులవంచ నరసింహారావుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరి ధనుంజయ, సర్పంచులు సింగం బాలకృష్ణ, పిల్లి ఉమారాణి అభినయ్ యాదవ్, సల్వాది సరస్వతి నగేష్,మాజీ సర్పంచ్ బచ్చనబోయిన రేణుక శ్రీనయ్య ఉప సర్పంచ్ కోట్ల శ్రీనాథ్ సుప్రియ,బీఆర్ఎస్ నాయకులు రామగిరి చంద్రశేఖర రావు, నాగులవంచ నాగేశ్వర రావు,కూనూరి సైదిరెడ్డి, ఇనుపాముల రామారావు, నాగులవంచ పరశురాం రావు,కామల్ల రాములు, నాగులవంచ లక్ష్మీ నారా యణరావు, మేకల వెంకట్ రెడ్డి,కట్టెబోయిన రాంబాబు, షేక్ సి రాజ్ షేక్ మోహిన్,స్థానికులు జాల

నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గుర్రంపోడు గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు



**గుర్రంపొడి మార్చ్ 29, :** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే అంశంలో పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని పాఠశాలలో నేర్పించే క్రమశిక్షణతో పాటు వారి తల్లిదండ్రులు వారికి క్రమశిక్షణకు సంబంధించిన విషయాలు నేర్పించి పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిరీషా రెడ్డి,ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్,జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,జే వీవీ అధ్యక్షులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సతీష్ రెడ్డి,స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, ఆమలూరు సర్పంచ్ మేకల రమణ సత్యనారాయణ,జూనూతల సర్పంచ్ వసంత రాజశేఖర్, సిపిఐ నాయకులు రేపాక లక్ష్మీపతి,ఊట్లపల్లి ఉప సర్పంచ్ అన్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య,రాచల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో నీటి ఎద్దడిపై ,గళం విప్పిన నాయకుడు

**- మారుమూల గ్రామాలకు బోర్ వేయించి గ్రామానికి ఊపిరి పోసిన సిర్పూర్ శాసన సభ్యులు**

**- నీటి సమస్య పరిష్కరించిన శాసనసభ్యులుకు గ్రామస్తుల పాలాభిషేకం**

**- అప్పుడు తండ్రి,ఇప్పుడు తనయుడు గా గ్రామస్తుల హర్షం**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మార్చి 29,:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలంలోని మారుమూల గ్రామాలైన జిల్లెడ,మొర్లిగూడ గ్రామాలకు ఎమ్మెల్యే డా, పాల్వాయి హరీష్ బాబు కలెక్టర్‌తో మాట్లాడి మారుమూల ప్రాంతంలో బోర్ వేయించి గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించిన నాయకుడిగా నిలిచారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా సిర్పూర్ నియోజకవర్గంలోని ఎన్నో సమస్యలపై అసెంబ్లీలో స్వరం వినిపించిన నాయకుడిగా కూడా పేరు సంపాదించుకున్నారు. ఇప్పుడు నీటి ఎద్దడి సమస్యపై అసెంబ్లీలో గట్టిగా గళం వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడి గురించి వివరంగా చర్చిస్తూ, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఎమ్మెల్యే కృషితో బోర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతగా పాలాభిషేకాలు నిర్వహించారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి ముందుండి పరిష్కారం చూపిన నాయకుడిగా ఆయనపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు..

ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

**- రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం**

**- ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం**

**ఖమ్మం, భద్రాచలం : మార్చి 29, :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహో త్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగ ణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్చా రణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం,



రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు.పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు.శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస న్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహి ంచారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

# సీఎస్‌కే ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్- ఐపీఎల్‌కు రెండు వారాలపాటు ధోనీ దూరం

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) అభిమానులకు ఊహించని షాక్ తగిలింది. జట్టు కీలక ఆటగాడు, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గాయపడినట్లు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. కాలికి సంబంధించిన కండరాల గాయం కారణంగా ధోనీ టోర్నీలో తొలి రెండు వారాల పాటు మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని సీఎస్‌కే యాజమాన్యం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.గత కొన్ని రోజులుగా ధోనీ ప్రాక్టీస్ సెషన్లలో చురుగ్గా పాల్గొంటూ కనిపించాడు. బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌లోనూ తనదైన శైలిలో మెప్పించాడు. సీఎస్‌కే కూడా అతడి ప్రాక్టీస్ వీడియోలను అభిమానులతో పంచుకుంటూ వచ్చింది. అయితే ప్రాక్టీస్ సమయంలోనే ధోనీ కాలిపిక్క కండరానికి గాయం కావడం జట్టుకు పెద్ద దెబ్బగా మారింది. వైద్యుల సూచన మేరకు అతడు కనీసం రెండు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాల్సి వస్తోంది.ఈ పరిణామంతో ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు ధోనీ అందుబాటులో ఉండకపోవడం ఖాయం అయింది. కనీసం నాలుగు మ్యాచ్‌లకు అతడు దూరమయ్యే అవకాశం ఉందని సమాచారం. మార్చి 30న సీఎస్‌కే తన తొలి మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్?తో ఆడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 3న పంజాబ్ కింగ్స్, ఏప్రిల్ 5న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఏప్రిల్ 11న ఢిల్లీ క్యాపిటల్స్?తో తలపడనుంది. ఈ



మ్యాచ్‌లకు ధోనీ దూరంగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అతడు ఫిట్‌గా మారితే ఏప్రిల్ 14న కోల్?కతా నైట్ రైడర్స్?తో జరిగే మ్యాచ్‌లో తిరిగి జట్టులో చేరే అవకాశం ఉందని అంచనా.ధోనీ గైర్హాజరీలో జట్టుపై అదనపు భారం పడనుంది. కెప్టెన్ రుతురాజ్

# భారత్‌కు భారీ గుడ్‌న్యూస్! ఇక గ్యాస్ కష్టాలు తీరిపోయినట్టేనా?

హోర్ముజ్ జలసంధిని ఇరాన్ ప్రభుత్వం మూసివేసినప్పటికీ, భారత్‌కు ఎల్‌పిజి సరఫరాలు క్రమంగా పునఃప్రారంభమవుతున్నాయి. షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం 'దీఔ జుశ్రీఎ', 'దీఔ ుఎతీవ' అనే రెండు ఎల్‌పిజి ట్యాంకర్లు ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి గుండా భారత్ వైపు ప్రయాణిస్తున్నాయి. నౌకా రవాణా దాదాపుగా నిలిచిపోయిన ఈ కీలక సముద్ర మార్గంలో ఇది ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. అయితే తమ అనుమతితో శత్రుత్వం లేని నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలు గల్ఫ్ ప్రాంతాన్ని దాటి తూర్పు వైపు కదులుతున్నాయి. ఇప్పటికే 'శివాలిక్', 'నందా దేవి', 'పైన్ గ్యాస్', 'జగ్ వసంత్' వంటి ట్యాంకర్లు ముందుకు సాగాయి.ఇంకా మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో అనేక నౌకలు చిక్కుకుపోయిన పరిస్థితి కొనసాగుతోంది. శుక్రవారం నాటికి ఐదు ఎల్‌పిజి ట్యాంకర్లతో పాటు సుమారు 20 భారతీయ నౌకలు అక్కడే నిలిచిపోయాయి. 'జగ్ విక్రమ్', 'గ్రీన్ ఆశా', 'గ్రీన్ సాన్వి' వంటి నౌకలు పశ్చిమ హోర్ముజ్ ప్రాంతంలోనే ఉండిపోయాయి. ఈ పరిణామాల మధ్య భారత్‌లో గ్యాస్ సంక్షోభం తీవ్రంగా మారుతోంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఎల్‌పిజి దిగుమతిదారైన భారత్‌లో సరఫరా లోటు పెరుగుతోంది. దేశీయ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పరిశ్రమలకు గ్యాస్ సరఫరాను తగ్గించే చర్యలు తీసుకుంటోంది.




గణాంకాల ప్రకారం భారత్ గత సంవత్సరం 33.15 మిలియన్ టన్నుల ఎల్‌పిజిని వినియోగించింది. ఇందులో సుమారు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చింది. ముఖ్యంగా, ఈ దిగుమతుల్లో దాదాపు 90 శాతం మధ్యప్రాచ్య దేశాలపై ఆధారపడి ఉండటం ప్రస్తుత సంక్షోభాన్ని మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది. అయితే పరిస్థితి క్రమంగా మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. గల్ఫ్ ప్రాంతంలో చిక్కుకుపోయిన ఖాళీ నౌకల్లోకి ఎల్‌పిజిని లోడ్ చేసి, సరఫరాలను త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.





# ఐపీఎల్ 2026 ఆరంభంలోనే వివాదం..

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభమే వివాదంతో మొదలైంది. శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ఎ) మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో ఒక వివాదాస్పద క్యాచ్ సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. ఆర్సీబీ ప్లేయర్ ఫిల్ సాల్ట్ బౌండరీ లైన్ వద్ద పట్టిన క్యాచ్‌పై థర్డ్ అంపైర్ ఇచ్చిన నిర్ణయంపై నెటిజన్లు, క్రికెట్ విశ్లేషకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇది అంపైరింగ్ తప్పిదం అంటూ ఫ్యాన్స్ విమర్శల వర్షం కురిపిస్తున్నారు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ 14వ ఓవర్లో ఈ ఘటన చోటుచేసుకుంది. రోమారియో షెపర్డ్ వేసిన షార్ట్ డెలివరీని హెన్రిక్ క్లాసెన్ మిడ్-వికెట్ వైపు బలంగా బాదాడు. బౌండరీ వద్ద ఉన్న ఫిల్ సాల్ట్ వెనక్కి పరుగెత్తుతూ గాలిలోకి ఎగిరి బంతిని అందుకున్నాడు. అయితే, అతను కింద పడే క్రమంలో అతని వెనుక భాగం లేదా పాదం బౌండరీ కుషన్‌ను తాకినట్లు రీప్లేలో కనిపించింది. ముఖ్యంగా కుషన్ స్వల్పంగా కదలడం టీవీల్లో స్పష్టంగా తెలిసింది. కానీ, థర్డ్ అంపైర్ అన్ని యాంగిల్స్ సరిగ్గా చూడకుండానే, ముఖ్యంగా బ్యాక్ యాంగిల్ చెక్ చేయకుండానే క్లాసెన్ అవుట్ దారితీసింది.మైఖేల్ వాన్ ఏమన్నారంటే?ఈ నిర్ణయంపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ ట్విట్టర్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నాకు తెలిసైతే ఫిల్ సాల్ట్ పాదం ఖచ్చితంగా బౌండరీ స్పాంజ్ (కుషన్)ను తాకింది. అది ఆర్సీబీకి అనుకూలంగా వచ్చిన పెద్ద నిర్ణయం. అసలు ఎటువంటి సందేహం లేకుండా దాన్ని అవుట్ అని ఎలా ఇస్తారు? కుషన్ కూడా కదిలింది కదా" అని వాన్ ప్రశ్నించారు. పెవిలియన్‌కు పంపడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.జూమ్ చేసి చూస్తే ఏమైంది?సోషల్ మీడియాలో అభిమానులు ఈ క్యాచ్‌ను జూమ్ చేసి స్క్రీన్ షాట్లు పెడుతున్నారు. సాల్ట్ బంతిని పట్టుకుని కిందకు వంగినప్పుడు అతని టీ-షర్ట్ లేదా బ్యాక్ సైడ్ కుషన్‌ను తాకడం వల్ల కుషన్ తన స్థానం నుంచి కాస్త పక్కకు జరగడం వీడియోల్లో కనిపిస్తోంది. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్‌కు అనుకూలంగా నిర్ణయం ఇవ్వాలి. కానీ అంపైర్ తొందరపడి అవుట్ ఇవ్వడంతో హైదరాబాద్ టీమ్ ఒక కీలక వికెట్‌ను కోల్పోవాల్సి వచ్చింది. దీనివల్ల క్లాసెన్ (31 పరుగులు) ఇన్నింగ్స్ అర్ధాంతరంగా ముగిసింది.


# 16 ఏళ్ల నిరీక్షణకు ఇచ్చిపడేశారుగా

సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 202 పరుగుల భారీ లక్ష్యాన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కేవలం 15.4 ఓవర్లలోనే ఛేదించి దిమ్మతిరిగే షాకిచ్చింది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో 200 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఆర్సీబీ ఛేదించడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో 2010లో పంజాబ్ జట్టుపై బెంగళూరు ఈ ఘనత సాధించింది. సుదీర్ఘమైన 16 ఏళ్ల నిరీక్షణ తర్వాత మళ్ళీ సొంత మైదానంలో ఇంతటి భారీ లక్ష్యాన్ని విజయవంతంగా అధిగమించి చరిత్ర సృష్టించింది.ఈ విజయం కేవలం 16 ఏళ్ల నిరీక్షణను ముగించడమే కాకుండా, ఐపీఎల్ చరిత్రలోనే ఒక సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా ఆర్సీబీ నిలిచింది. గతంలో 2025లో గుజరాత్ జట్టుపై రాజస్థాన్ రాయల్స్ 15.5 ఓవర్లలో ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఆర్సీబీ 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ముగించి ఆ రికార్డును తన పేరుతో రాసుకుంది.ఈ విజయం కేవలం 16 ఏళ్ల నిరీక్షణను ముగించడమే కాకుండా, ఐపీఎల్ చరిత్రలోనే ఒక సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా ఆర్సీబీ నిలిచింది. గతంలో 2025లో గుజరాత్ జట్టుపై రాజస్థాన్ రాయల్స్ 15.5 ఓవర్లలో ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఆర్సీబీ 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ముగించి ఆ రికార్డును తన పేరుతో రాసుకుంది.ఈ చారిత్రాత్మక విజయానికి యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్ పునాది వేశాడు. కేవలం 26 బంతుల్లోనే 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 61 పరుగులు చేసి ప్రత్యర్థి



బౌలర్లకు చుక్కలు చూపించాడు. మరోవైపు వెటరన్ స్టార్ విరాట్ కోహ్లీ తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. 38 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. వీరిద్దరి ధాటికి హైదరాబాద్ బౌలర్లు చేతులెత్తేశారు.ఈ చారిత్రాత్మక విజయానికి యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్ పునాది వేశాడు. కేవలం 26 బంతుల్లోనే 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 61 పరుగులు చేసి ప్రత్యు వెటరన్ స్టార్ విరాట్ కోహ్లీ తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. 38 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. వీరిద్దరి ధాటికి హైదరాబాద్ బౌలర్లు చేతులెత్తేశారు.బ్యాటింగ్‌కు ముందు బౌలింగ్‌లోనూ ఆర్సీబీ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఐపీఎల్ అరంగేట్రం చేసిన జాకబ్ డఫీ అద్భుత ప్రదర్శన చేశాడు. 4 ఓవర్లలో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి వంటి కీలక వికెట్లను పడగొట్టాడు. బ్యాటింగ్‌కు ముందు బౌలింగ్‌లోనూ ఆర్సీబీ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఐపీఎల్ అరంగేట్రం చేసిన జాకబ్ డఫీ అద్భుత ప్రదర్శన చేశాడు. 4 ఓవర్లలో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి వంటి కీలక వికెట్లను పడగొట్టాడు.డఫీ స్పెల్ కారణంగానే హైదరాబాద్ జట్టు మరీ భారీ స్కోరు చేయకుండా అడ్డుకోగలిగారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన బెంగళూరు, 2026 సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది. దీంతో మరోసారి ట్రోఫీ ఆర్సీబీ ఖాతాలోకి చేరుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదే ఫాం కంటిన్యూ చేస్తే వరుసగా రెండోసారి ట్రోఫీని దక్కించుకునే అవకాశం ఉంది.

# బంగారం, వెండి ధరలకు బ్రేకులు



ఈ రోజు బంగారం, వెండి ధరల్లో ఎలాంటి మార్పులు లేవు. స్థిరంగా కొనసాగుతున్నాయి. కానీ గత రెండు రోజులుగా బంగారం, వెండి ధరలు భారీగానే పెరుగుతున్నాయి. గతంలో రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు.. గత కొన్ని రోజులుగా అంతే రికార్డు స్థాయిలో దిగి వస్తున్నాయి. తాజాగా మార్చి 29వ తేదీన బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. మరి ఈ రోజుబెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.
ఇక వెండి విషయానికొస్తే.. ధర స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి ధర హైదరాబాద్, చెన్నై, కేరళలలో రూ.2,50,000 ఉండగా, ఇతర నగరాల్లో 2,45,000 రూపాయల వద్ద ట్రేడవుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం వ్యాపారం ప్రధానంగా అమెరికన ప్రధాన నగరాల్లో ధరలను తెలుసుకుందాం..
ఇది కూడా చదవండి: జశ్రీఝుఅఱఅస్త్ర ుఱజూం: మీ ఇంటి పైకప్పు మీద ఉన్న ట్యాంక్ మురికిగా ఉందా? ఈ సింపుల్ చిట్కాలతో చిటికలో క్లీనింగ్హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.
విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,220 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,020 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,36,600 వద్ద కొనసాగుతోంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద కొనసాగుతోంది.
ఇక వెండి విషయానికొస్తే.. ధర స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి ధర హైదరాబాద్, చెన్నై, కేరళలలో రూ.2,50,000 ఉండగా, ఇతర నగరాల్లో 2,45,000 రూపాయల వద్ద ట్రేడవుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం వ్యాపారం ప్రధానంగా అమెరికన్ డాలర్‌లోనే జరుగుతుంది. డాలర్ బలపడితే ఇతర దేశాల కరెన్సీలతో కొనుగోలు చేసే వారికి బంగారం ఖరీదుగా అనిపిస్తుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కొనుగోలు తగ్గుతుంది. డిమాండ్ తగ్గడం వల్ల సహజంగానే బంగారం ధరలపై ప్రభావం పడుతుంది. ఈ ధరలు ఉదయం 6 గంటతలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

# దూసుకెళ్తున్న హైదరాబాద్, బెంగళూరు!

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ టెక్ హబ్‌లు బెంగళూరు, హైదరాబాద్ దేశ పట్టణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఎ=ఞఎ 2026 నివేదిక ప్రకారం గత ఐదేళ్లలో ప్రధాన నగరాల్లో చేర్చబడిన ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్‌లో సుమారు 53 శాతం ఈ రెండు నగరాల వాటానే కావడం వాటి ప్రాధాన్యతను స్పష్టంగా చూపిస్తోంది. ఇండియాస్పోరా గ్లోబల్ ఏఐ సమ్మిట్ 2026లో విడుదలైన ఈ నివేదిక ఈ నగరాలు ఇప్పుడు ఢిల్లీ చీజ=, ముంబై వంటి సాంప్రదాయ ఆర్థిక కేంద్రాలకు సవాలు విసురుతున్నాయని పేర్కొంది. విమానయాన రంగంలో కూడా ఈ రెండు నగరాలు తమ ఆధిపత్యాన్ని చాటుతున్నాయి. గత రెండేళ్లలో దేశంలోని అగ్ర ఎనిమిది నగరాలకు కొత్త దేశీయ విమాన కార్యకలాపాల్లో దాదాపు 50 శాతం ఈ నగరాల నుంచే వచ్చాయి.వ్యాపార రంగంలోనూ ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. 2024--25లో నమోదు కానున్న ప్రతి నాలుగు కొత్త కంపెనీలలో ఒకటి ఈ రెండు నగరాల్లోనే స్థాపించబడుతుండటం, పెట్టుబడులు మరియు వ్యాపార అవకాశాలు ఎలా కేంద్రీకృతమవుతున్నాయో సూచిస్తోంది. బెంగళూరు ఇప్పటికీ దేశంలో స్టార్టప్‌లకు కేంద్రంగా నిలుస్తోంది. టెక్నాలజీ ఆవిష్కరణలు, వెంచర్ క్యాపిటల్ పెట్టుబడులు, ట్టుబడులు మరియు వ్యాపార అవకాశాలు ఎలా కేంద్రీకృతమవుతున్నాయో సూచిస్తోంది. బెంగళూరు ఇప్పటికీ దేశంలో స్టార్టప్‌లకు కేంద్రంగా నిలుస్తోంది. టెక్నాలజీ ఆవిష్కరణలు, వెంచర్ క్యాపిటల్ పెట్టుబడుఅధునాతన ఉద్యోగ అవకాశాలు ఇక్కడ విస్తృతంగా లభిస్తున్నాయి. బ్యాంకింగ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు అధికంగా ఉండటం, ఈ నగర ఆర్థిక స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తోంది. మరోవైపు హైదరాబాద్ వేగంగా ఎదుగుతున్న టెక్ హబ్‌గా గుర్తింపు పొందుతోంది. ముఖ్యంగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (+జజలు) స్థాపనలో ఈ నగరం కీలకంగా మారింది. ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ ఉద్యోగాలు పెరుగుతుండగా, మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.



